# వైసీపీ నాయకులకు తగిన సమయంలో బుద్ధిచెబుతాం



**కర్నూలు విద్య, మార్చి, 30, ప్రభాతవార్త:** లోకేష్ పాదయాత్రలో కలవడానికి వెళ్లిన బ్రహ్మణ ప్రతినిధులను పలకరించకుండా అవమానించారని వైసీపీ నాయకులు చేస్తున్న ప్రచారాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు, రాష్ట్రీయ బ్రహ్మణ సంఘటన ఉమ్మడి కర్నూలు జిల్లా కో-ఆర్డినేటర్ ఎస్‌కె శ్రీనివాసరావు ఖండించారు. బ్రహ్మణ సమాజాన్ని తప్పు దారి పట్టించడానికి వైసీపీ నాయకులు ఇలాంటి ప్రచారాలు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. వాస్తవంగా భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత బ్రహ్మణుల కోసం భారతదేశంలోని మొట్టమొదటి సారిగా కార్పొరేషన్ ఏర్పాటు చేసి దాని ద్వారా అనేక పథకాలను ప్రవేశపెట్టి బ్రహ్మణ విద్యార్థుల చదువు కోసం స్కాలర్‌షిప్‌లు ఇవ్వడం ఎందరో బ్రహ్మణ విద్యార్థులు విదేశాల్లో చదువుకోవడానికి కావాల్సిన ఆర్థికసహాయాన్ని చేయడం ద్వారా అదేవిధంగా పేద బ్రహ్మణులు మరణించినప్పుడు వారి కర్మకాండ కోసం ఆర్థికసాయం అందించడం, పేద, వృద్ధ బ్రహ్మణులకు పెన్షను అందించడం నైపుణ్యాభివృద్ధి కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టి వారి అభ్యున్నతికి పాటుపడడం జరిగింది. వైసీపీ అధికారంలోకి వచ్చిన నాలుగు సంవత్సరాల్లో బ్రహ్మణ కార్పొరేషన్లు భూస్థాపితం చేయడమే కాకుండా బ్రహ్మణ కార్పొరేషన్లకు ఎలాంటి నిధులు ఇవ్వకుండా బ్రహ్మణ దోషులుగా నిలిచిపోయారు. అలాంటి వారు లోకేష్ బ్రహ్మణులను అదరించలేదని, వారి సమస్యలను పట్టించుకోలేదని, వారు ఇచ్చిన వినతి పత్రాలను స్వీకరించలేదని గోలెల్స్ ప్రచారం చేయడాన్ని ఖండిస్తున్నట్లు తెలిపారు. బ్రహ్మణులు అన్ని గమనిస్తున్నారు. సరైన సమయంలో సరైన రీతిలో బుద్ధిచెప్పడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. సమావేశంలో ఎస్ కె శ్రీనివాసరావు, టిడిపి నాయకులు, రాష్ట్రీయ బ్రహ్మణ సంఘటన కో-ఆర్డినేటర్ తదితరులు పాల్గొన్నారు.


# కర్నూలు । నంద్యాల

వార్త

31 మార్చి 2023 శుక్రవారం పేజీలు 4


- బెడిసికొడుతున్న బైజూస్ ట్యాబ్‌లు..
- ట్యాబ్‌ల్లో సినిమాలు చూస్తున్న విద్యార్థులు?..
- ఉపాధ్యాయ సంఘాలు మండిపాటు..
- విద్యాశాఖదే బాధ్యతంటున్న తల్లిదండ్రులు..

• వివరాలు 2లో

**ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొన్ని పథకాలు వికటిస్తుంటాయి.. వీటిలో విద్యార్థులకు ఇచ్చిన ట్యాబ్‌లు ఒకటి.. విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకురావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నాడు-నేడు పథకం ప్రవేశపెట్టి ప్రభుత్వ విద్యా సంస్థలల్లో ఆధునిక వసతులు, సౌకర్యాలు కల్పించేందుకు రంగం సిద్ధం చేసారు.. ఈ మేరకు దశల వారీగా పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నారు.. అయితే దీనిలో భాగంగానే విద్యార్థులకు మరింత ఆధునిక టెక్నాలజీని అందిపుచ్చుకోవాలని పాఠశాల విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేసారు.. అదే విధంగా బైజూస్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకుని బైజూస్ ద్వారా ట్యాబ్‌లలో ఎప్పటికప్పుడు కొత్త అంశాలు, పాఠ్యాంశాల బోధనా విధానాన్ని తెలుసుకునేలా ఏర్పాటు చేసారు.. ఈ మేరకు విద్యార్థులకు ట్యాబ్‌లు ఇచ్చారు.. ఇంత వరకు బాగానే ఉంది.. అయితే చిక్కంతా ట్యాబ్‌లతోనే వచ్చింది.. రెండేళ్లు కూడా నిండని చిన్నారులు కూడా టచ్‌ఫోన్ వాడే రోజులు వచ్చేసిన ఈ కాలంలో హైస్కూల్ విద్యార్థులు వాడే ట్యాబ్‌ల్లో సిమ్‌లు వేసి పాఠ్యాంశాలకు బదులుగా చలనచిత్రాలు వీక్షిస్తూ పాఠశాల విద్యార్థులు పక్కదోవ పడటమే కాకుండా ప్రభుత్వ పథకాన్ని అపహాసం చేస్తున్నట్లు తెలుస్తోంది.. ఇటీవల రాష్ట్ర రాజదానిలో చోటు చేసుకున్న సంఘటనలే ఇందుకు నిదర్శనాలుగా నిలుస్తున్నాయి..**

**విద్యార్థులకు ఇచ్చిన ట్యాబ్‌లు ఇంటికి పట్టుకెళ్లి బైజూస్ కంటెంట్‌కు సంబందం లేనివి చూశారని తరగతి ఉపాధ్యాయుడు, హెచ్‌ఎంలను బాధ్యులుగా చేస్తూ మెమోలు ఇవ్వటంపై ఉపాధ్యాయ సంఘాలు మండిపడుతున్నాయి..**

కోసిగి, ప్రభాతవార్త



# బైజూస్‌లో.. పాఠాలకు దూరం..!






## ప్రమాదవశాత్తు.. రెండు గుడిసెలు దగ్ధం..!

- కాలిపోయిన 40 క్వింటాళ్ళ పత్తి
- ధాన్యం,దస్తులు,బీరువా,స్కూటర్ పూర్తిగా దగ్ధం
- రూ.12 లక్షల ఆస్థినష్టం
- ప్రభుత్వం ఆదుకోవాలంటున్న బాధితుడు





**మాధవరం(మంత్రాలయం), మార్చి 30,ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాధవరం గ్రామంలో గురువారం ఘోర అగ్ని ప్రమాదం జరొగింది.ఈ అగ్ని ప్రమాదంలో రెండు గుడిసెలు పూర్తిగా దగ్ధం కాగా రైతు ఆరుగాలం కష్టపడి పండించిన పత్తి, ధాన్యం, దుస్తులు,నగదు తదితర వస్తువులు కూడా పూర్తిగా దగ్ధమయ్యాయి. నివసించ దానికి ఇళ్ళు లేకపో వడంతో బాధితుడు ఎక్కడ నివసించాలో తెలియక దిక్కులు చూడాలి ్సన పరిస్థితి ఏర్ప డింది.మాధవరం ఎస్‌ఐ కిరణ్‌బాబు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చె ందిన బోయ బొగ్గుల నరసన్న అనే రైతు తనకు ఉన్న రెండు గుడిసెలలో ఒక దానిలో ఎద్దులను కట్టివేస్తుండగా మరో గుడిసెలో తన కుటు ంబ సభ్యులతో నివాసం ఉంటున్నాడు.అయితే శ్రీరామ నవమి పర్వదినం కావడంతో తన కుటుంబ సభ్యులతో గుడిసెలోఉండగా ప్రమాదవశాత్తు ఒక్కసారిగా తాను ఎద్దులను కట్టివేస్తున్న గుడిసెలో మంటలు చెలరేగాయి.అదృష్టవశాత్తు ఆ సమయంలో గుడిసెలో ఎద్దులు లేకపోవడంతో ఎద్దులకు ప్రాణాపాయం తప్పింది.చుట్టుప్రక్కల వారు గమనించి మంటలను ఆర్పేలోపు తాము ఉన్న గుడికు నిప్పు అంటుకుంది.ఈ గుడిసెలోఉన్న సుమారు 40 క్వింటాళ్ళ పత్తి,రూ.లక్ష నగదు,ఒక స్కూటర్,బీరువాలోని దుస్తులు,ఆహార ధాన్యం,ఒక టివి తదితర వస్తువులు పూర్తిగా దగ్ధమయ్యాయి.రెండు గుడిసెలు పూర్తిగా కాలిపోవడంతో బాధితుడు నివసించడానికి గూడు లేకుండా పోయింది.మొత్తం రైతుకు రూ.సుమారు రూ.12 లక్షలు ఆస్థినష్టం జరిగింది.సమాచారం తెలుసుకున్న ఎస్ఐ తన సిబ్బందితో వచ్చి సంఘటనా స్థలాన్ని పరిశీలించాడు.ఫైర్ స్టేషన్‌కు సమాచారం ఇచ్చినా ఫైర్ ఇంజన్ వచ్చేలోపు జరగాలి ్సన నష్టం జరిగిపోయింది.ప్రభుత్వం బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## శ్రీ రాఘవేంద్రస్వామి సన్నిధిలో కార్మికశాఖ మంత్రి గుమ్మనూరు జయరాం

- ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మంత్రి
- మంత్రిని ఆశీర్వదించిన పీఠాధిపతి



**మంత్రాలయం,మార్చి 30,ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనార్థమై రాష్ట్ర కార్మికశాఖ మంత్రి గుమ్మనూరు జయరాం గురువారం మంత్రాలయం విచ్చేశారు.వీరికి శ్రీమఠం అధికారుతలు సాంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికారు.శ్రీమఠం ఆనవాయితీ ప్రకారం ముందుగా గ్రామ దేవత మంచాలమ్మను దర్శించుకొని మంగళ హారతులిచ్చారు.అనంతరం శ్రీ రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. శ్రీమఠం ప్రాకారంలో తిరుగుతూ మొక్కులు తీర్చుకున్నారు.వీరికి శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు శ్రీ రాఘవేంద్రస్వామి మెమెంటో, ఫల, పుష్ప, మంత్రాక్షితలతో ఆశీర్వదించారు. వీరివెంట మంత్రి సోదరుడు నారాయణ స్వామి, శ్రీమఠం మేనేజర్ ఎస్‌కె శ్రీనివాసరావు,అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహమూర్తి తదితరులు ఉన్నారు.

## రాబోయే ఎన్నికల్లో వైసీపీ జెండా ఎగురవేస్తాం..!



- తెదేపా నాయకుల తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలి
- కమిషన్ల కోసం రాష్ట్ర భవిష్యత్తు చంద్రబాబుతోనే నాశనం

**నంద్యాల క్రైం, మార్చి, 30, ప్రభాతవార్త:** రాబోయే ఎమ్మెల్యే ఎన్నికల్లో మళ్లి వైసీపీ జెండా ఎగురవేస్తామని నంద్యాల శాసన సభ్యులు శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి స్పష్టం చేశారు. గురువారం పట్టణంలోని తెజేశ్వని హోటల్ నందు రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ పిపి నాగిరెడ్డి,మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, మార్కెట్‌యార్డు చైర్మన్ మహేశ్వర్‌రెడ్డి నంద్యాల నియోజకవర్గం సచివాలయ కన్వీనర్లు, సచివాలయ ఇంచార్జీలతో కలిసి సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా నియోజకవర్గం లో కన్వీనర్లు, ఇంచార్జీలు ప్రజలతో మమేకమై సమస్యలు తెలుసుకొని పరిస్కార మార్గం చూపాలన్నారు. వైసీపీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతిఒక్కరికి అందించేలా కృషిచేయాలన్నారు. తెదేపా పాలకులు అనునిత్యం వైసీపీ ప్రభుత్వంపై విషం చిమ్ముతున్నారని అరోపించారు. రాష్ట్రంలోఎక్కడా లేనివిధంగా అభివృద్ది జరుగుతుంటే కళ్లుండి కబోదిలా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. నంద్యాల అభివృద్ది అంటే శిల్పాతోనే సాధ్యమనిపిస్తున్నామని తెలిపారు. తెదేపా నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ప్రజలు తిప్పికొట్టాలని తెలిపారు. గత 14 సంవత్సరాల టిడిపి పాలనలో ఎక్కడా లేని అవి నీతి జరిగిందనిరాష్ట్రాన్ని అప్పుల ఊబిలో దించిన ఘనుడు చంద్రబాబు నాయుడు అన్నారు. కమిషన్ల కోసం రాష్ట్ర భవిష్య త్తును పణంగా పెట్టడం బాబు పనిగా మార్చుకున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ పి మధుసూధన్‌రెడ్డి, ఎంపిపి శెట్టి ప్రభాకర్, గోస్పాడు ఎంపిపి అర్థర్ సైమన్, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ విజయశేఖర్‌రెడ్డి, సిద్ధం శివరాం, యాళ్లూరు సొసైటి ప్రసిడెంట్ రామసుబ్బారెడ్డి, నంద్యాల మండల సచివాలయ కన్వీనర్ బసవేశ్వర్‌రెడ్డి, కౌన్సిలర్ పురంధర్, చంద్రశేఖర్, పార్థుడు, బాష, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## 'గొర్విమానుపల్లెలో ఏం జరుగుతోంది ..?

- ఉపాధి గ్రామ సభకు భారీ పోలీసు బందోబస్తు
- వైసీపీలో ముదురుతున్న వర్గ పోరు ..
- గ్రామంలో క్షీనిస్తున్న శాంతి భద్రతలు ..
- పోలీసులకు తలనొప్పిగా మారుతున్న వైనం ..



**కొలిమిగుండ్ల, మార్చి 26, ప్రభాతవార్త** మండలంలోని గొర్విమానుపల్లె గ్రామంలో అసలేం జరుగుతోంది అన్న చర్చ కొలిమిగుండ్ల మండలంలో జోరుగా కొనసాగుతోంది. అతి సమస్యాత్మక గ్రామాల్లో ఒకటైన గొర్విమానుపల్లె గ్రామంలో రోజు రోజుకీ శాంతి భద్రతలు క్షీనిస్తున్నాయన్న విషయం చర్చనీయాంశంగా మారింది. ఇందుకు ఉదాహరణ గురువారం గొర్విమానుపల్లె గ్రామంలో జరిగిన ఉపాధి గ్రామ సభనే చెప్పవచ్చు. ఒక చిన్న గ్రామంలో ఉపాధి గ్రామ సభ జరుగుతుండగా సిఐ స్థాయి అధికారి ఇరువురు ఎస్‌ఐలు, పోలీసులతో అక్కడే తిష్ట వేసి గ్రామ సభను పర్యవేక్షించడం చూస్తే గొర్విమానుపల్లెలో శాంతి భద్రతల పరిస్థితి ఏలా వుందో అర్థమవుతుంది. ఉపాధి గ్రామ సభలో వైసీపీకి చెందిన ఇరు వర్గాలు ఘర్షణ పడే అవకాశం వున్నందున పోలీసులు ప్రత్యేక బందోబస్తు నిర్వహించాల్సి వచ్చింది. గ్రామంలో పోలీస్ పికెట్ కొనసాగుతున్నా ఇటీవలే ఓవ్యక్తిపై హత్యాయత్నం జరగడం ఇప్పటికే చర్చనీయాంశం అయ్యింది. ఇటీవల గ్రామంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీనించాయని పలువురు గ్రామస్థులు వాపోతున్నారు. దీనికి తోడు వైసీపీలో ఇరు వర్గాలు అధిపత్యం కోసం ప్రయత్నిస్తూ, ఒకరిపై ఇకరు పై చెయ్యి సాధించడానికి ఆరాటపడుతుండటం పోలీసులకు తీవ్ర తలనొప్పిగా మారింది. ఇటీవల గ్రామంలో దొంగతనాలు సైతం పెరిగాయని పలువురు గ్రామస్థులు వాపోతున్నారు. కొద్ది రోజుల క్రితం గ్రామానికి చెందిన ఓవ్యక్తి ఇంటి వద్ద వున్న మేకపోతును దొంగిలించగా, పోలీసులకు పిర్యాదు చేశారు. అయితే దొంగ ఎవరనే విషయం తెలిసినా చర్యలు తీసుకోవడంలో పోలీసులు విఫలమయ్యారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గొర్విమానుపల్లె గ్రామంలో ఎప్పుడు ఎంజరుతుందోనన్న అనుమానం పోలీసులకే వ్యక్తమవుతుండడం ఆందోళన కలిగించే అంశం. ఇప్పటికైనా అధికారులు కఠినచర్యలు చేపట్టి శాంతి భద్రతలు పరిరక్షించాలని ప్రజలు కోరుతున్నారు.

## తాలుకా పోలీస్ స్టేషన్ లో వెండి ఎమైంది...?



**కర్నూలు క్రైమ్‌చ,మార్చి,30,ప్రభాతవార్త :** కర్నూలు పోలీస్ స్టేషన్‌లో చోరీ జరిగింది ఏడాది క్రితం పంచలింగాల చెక్ పోస్ట్ వద్ద ఎలాంటి బిల్లులు లేకుండా తరలిస్తున్న 105 కిలోల వెండిని పట్టుకుని తాలుకా పోలీస్ స్టేషన్‌లో ఉంచారు.ప్రస్తుతం వెండి ధర ఎక్కువగా ఉండటంతో ఆ వ్యాపరి వెండికి సంబంధించిన పెనాల్టీ కట్టి తీసుకెళ్దామని 4 రోజుల నుండి తిరుగుతున్నాడు.కాగా ఇప్పటివరకు ముగ్గురు సిఐలు మారారు.ఎవరి హయంలోఈ వెండి మాయమైందనే కోణంలో పై అధికారులు విచారిస్తున్నాట్లు విశ్వసనీయ సమాచారం.

## వైభవంగా రాములోరి కళ్యాణం

**మహానంది, మార్చి, 30, ప్రభాతవార్త:** ప్రముఖ శైవక్షేత్రమైన మహానంది క్షేత్రంలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీసీతారామ లక్ష్మణ సమేత స్వామివార్ల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. గురువారం స్థానిక అభిషేక మండపం నందు ఆలయ వేదపండితులు రవిశంకర్ అవధాని అధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయచైర్మన్ కొమ్మా మహేశ్వర్‌రెడ్డి, ఇఒ చంద్రశేఖర్‌రెడ్డి అధ్వర్యంలో రాములవారి కళ్యాణం వైభవంగా నిర్వహించారు. ముందుగా ఆలయ ఇఒ, చైర్మన్ కళ్యాణ వస్త్రాలు, తలంబ్రాలు సౌభాగ్యద్రవ్యాలతో మంగళవాయిద్యాల, వేదమంత్రోశ్చరణతో ఊరేగింపుగా కళ్యాణవేదికకు చేరుకున్నారు. గణపతిపూజ, పుణ్యావచనం, పీఠార్చణ, వరపూజ, మధుమర్కసమర్పణ, కన్యాధానం, మహాసంకల్పం, జిలకరబెల్లం, సుముహూర్తం, మంగళ్యధారణ, ముత్యాలు, హరిద్రాక్షతలతో తలంబ్రాలు, నీరాజన మంత్రపుష్పంతో కళ్యాణకార్యక్రమం పూర్తి అయిందని వేదపండితులు తెలిపారు. ఈశ్వర్‌నగర్ నందు భక్తులకు వడపప్పు, పానకం పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో ఆలయ ధర్మకర్త మండలి సభ్యులు, ఆలయ సిబ్బంది గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కళ్యాణం వీక్షించారు.



# బైజూస్‌లో పాఠాలకు దూరం..!

**ఇళ్లకు వెళ్లి చూడగలమా:**
సగటున ఒక్కో పాఠశాలలో 50 మంది నుంచి 200 వరకు పిల్లలు ఉంటారు..వీరంతా ఇంటికి వెళ్లాక ఏం చేస్తున్నారని వారి ఇళ్లకు వెళ్లి చూడడం సాధ్యమయ్యే పనేనా, ఇంతగా తమను వేధించడం ఎంటని ఉపాధ్యాయ లోకం ప్రశ్నిస్తున్నారు.. నిర్దేశిత పాఠశాల పనివేళల్లో ఏదైనా జరిగితే అందుకు తాము బాధ్యత వహిస్తామే కానీ విరుద్దంగా ఇంటికెళ్లాక పిల్లల ట్యాబ్‌ల్లో ఏవేవో చూస్తున్నారని అందుకు తమల్ని బాధ్యుతలను చేయడం సరికాదంటున్నారు.. ఇలా చేస్తే ఉపాధ్యాయుల్లో ఆత్మస్థైర్యం దెబ్బతింటుందని ఉపాధ్యాయులపై ప్రభావం చూపుతుందని ఉపాధ్యాయులు అంటున్నారు.. 8వ తరగతి చదివే ప్రతి విద్యార్థి, వారికి బోధించే అందరు ఉపాధ్యాయులకు ట్యాబ్‌లు పంపిణీ చేసారు.. అందులో బైజూస్ సంస్థ 8వ తరగతి పాఠ్యాంశాలు మరికొన్ని వీడియోలు అప్లోడ్ చేసింది.. వాటిని మినహా మరేవీ చూడకూడదని ఆదేశించింది.. అయితే ట్యాబ్‌ల్లో అవి మినహా మిగిలిన ఏ ఇతర సమాచారం లభ్యం కాకుండా చర్యలు తీసుకోవాల్సిన విద్యాశాఖ అధికారులు ఆ పనిచేయకుండా టీచర్లను బాధ్యులుగా చేయటం సరైన విధానం కాదనే విమర్శలు వినిపిస్తున్నాయి..కొందరు విద్యార్థులు ట్యాబ్‌ల్లో వారికి చెందిన మెమొరి కార్డులను వేసుకుంటున్నారు.. దీంతో వాటిల్లో ఏం కావాలంటే అవి లభ్యమవుతున్నాయని, అసలు మెమోరీ కార్డు వేసుకునే ఆప్షన్ లేకుండా చేస్తే విద్యార్థులు వాటి జోలికి వెళ్లరు కదా.. అని హెచ్‌ఎంలు సూచిస్తున్నారు.. ఇవన్నీ ప్రభుత్వ స్థాయిలో చేయాల్సిన పనులు చేయకుండా ఉపాధ్యాయులే అన్నింటికి బాధ్యులనేలా అధికారుల తీరు ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. ట్యాబ్‌ల్లో ఏం చేస్తున్నారో విద్యాశాఖ ఉన్నతాధికారులకు ఎప్పటికప్పుడు సమాచారం వచ్చేలా ఏర్పాట్లు ఉన్నాయి.. ఇందులో భాగంగానే కొందరు విద్యార్థులు ఇంటికెళ్లాకా వారు చూడకూడనవి చూసారని అలర్ట్ మెసేజ్‌లు వస్తుండడంతో ఈ వ్యవహారాలు వెలుగులోకి వచ్చినట్లు విద్యాశాఖ అధికారులే తెలుపుతున్నారు..

**విద్యాశాఖదే బాధ్యత:**
బైజూస్ కంటెంట్ పంపిణీ సమయంలో బైజూస్ కంటెంట్ తప్ప ఏ ఇతర సమాచారం వాటిల్లో లభ్యం కాదు.. ఇందుకు సంబందించిన అన్ని జాగ్రత్తలు తీసుకున్నట్లు విద్యాశాఖ చెప్పింది.. తీరా ఇప్పుడేమో విద్యార్థులు వాటిల్లో సినిమాలు చూస్తున్నారని, పాటలు వింటున్నారని గుర్తించినట్లు తెలుపుతున్నారు.. అందుకు ఉపాధ్యాయులే బాధ్యులంటూ మెమోలు ఇవ్వడం సరికాదని ఉపాధ్యాయ సంఘాలు మండిపడుతున్నాయి.. పాఠ్యాంశాలు తప్ప మరి ఏవి రాకుండా కట్టడి చేయాల్సిన యంత్రాంగం ఆ చర్యలు తీసుకోకుండా ఉపాధ్యాయులపై పడితే ఏమి ప్రయోజనమని వాపోతున్నారు..అయితే వీటన్నిటికి విద్యాశాఖ బాధ్యత వహించాలని తెలుపుతున్నారు..

## పౌజియ కరీం పౌండేషన్ ద్వారా స్కాలర్‌సీప్ పంపిని

**ఆత్మకూరు మార్చి 30, ప్రభాతవార్త :** ఆత్మకూరు పట్టణం లోని ప్రభుత్వ జూనియర్ కళశాలలో ఈ రోజు పౌజియ కరీం పౌండేషన్ ద్వారా ఉర్దూ ప్రదమ,ద్వితియ సంవత్సరం చదువుతున్నా విద్యార్థిని విద్యార్థులకు స్కాలర్‌సీప్ పంపిని మరియు అద్యాపకులకు గౌరవ వేతనాలు పంపినిచేశారు. విద్యార్థులకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలు చొప్పున్న వంద మంది విద్యార్థులకు మరియు అద్యాపకులకు నాలుగు లక్షల రూపాయల గౌరవ వేతనం పౌండేషన్ ద్వారా ఎంఏ కరీం గారు పంపిని చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా మున్సిపల్ చైర్‌పర్స్‌న్ డాక్టర్ ఆసియామారుప్ ఆత్మకూరు ఎస్సై హుస్సెన్‌భాష పౌండేషన్ సెక్రటరీ అబ్దుల్ ఆలీం మరియు వైసిపి నాయకులు వరాల మాలిక్,షపి,ఉల్లాశాలి తదితరులు పాల్గొన్నారు.

## కన్నులపండువగా సీతారాముల కల్యాణం

**బేతంచెర్ల,మార్చి30,ప్రభాతవార్త:** మండలంలోని గ్రామ గ్రామానా,పట్టణంలోని వాడవాడలా శ్రీరామనవమిని పురస్కరించుకుని గురువారం సీతారాముల కల్యాణం కన్నులపండువగా నిర్వహించారు.పట్టణంలోని సంజీవనగర్,ఆంజనేయస్వామి,హనుమాన్‌నగర్ రాముల వారి ఆలయం,పలకచింతమాను ఆంజనేయస్వామి ఆలయం,గాడుబావి ఆంజనేయస్వామి ఆలయం,గౌరిపేట ఆంజనేయస్వామి ఆలయం,శ్రీ కన్యకాపరమేశ్వరి ఆలయాల నందు సీతారాముల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు.మండల పరిధిలోని హెచ్ కొట్టాల,బుగ్గానిపల్లె,బలపాలపల్లె,రహిమాన్‌పురం,అన్ని గ్రామాల్లోను సీతారాముల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు.ఆయా కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కల్యాణాన్ని వీక్షించారు.అనంతరం భక్తులకు నారాయణసేవను నిర్వాహకులు ఏర్పాటు చేయడం జరిగింది.ఆయా కార్యక్రమాలలో ప్రముఖులు బాబుల్‌రెడ్డి,మారుతి కృష్ణశర్మ,విశ్వనాథరెడ్డి,నాగమోహన్,అశ్వర్థనారాయణ, రమణ, గూని నాగరాజు,రాజు,మహేష్,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## కమనీయం.... రమణీయం రాములోరి కళ్యాణం

– భక్తులతో కిటకిటలాడిన రాములవారి ఆలయాలు
– వేదమంత్రాల నడుమ అత్యంత వైభవంగా సీతారామచంద్రస్వామి కళ్యాణం
– భక్తిశ్రద్ధలతో రాముల వారికి కళ్యాణ వేడుకలు

**గడివేముల, మార్చి30, ప్రభాతవార్త ;** గడివేముల మండలంలోని పలు గ్రామాల్లో గురువారంనాడు సీతారాముల కళ్యాణం వేడుకలు ఘనంగా జరిగాయి. మండలకేంద్రంలోని శ్రీ సీతారామ ఆంజనేయస్వామి దేవాలయంలో శ్రీరామనవమి పర్వదినం పురస్కరించుకుని శ్రీ సీతారామచంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా వేద పండితులు కొండూరి ఆదినారాయణశర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గడిగరేవుల గ్రామంలో, తిరుపాడు గ్రామంలో శ్రీ సీతారాముల కళ్యాణం వేడుకలు ఘనంగా జరిగాయి. పెసరవాయి గ్రామలంఒ గ్రంధివేముల ఎల్లారెడ్డి ఆధ్వర్యంలో రాధాకృష్ణశర్మ చేత సీతారాముల కళ్యాణం నిర్వహించారు. చిందుకూరు గ్రామంలో దుర్గా భోగేశ్వర ఆలయ ప్రధాన అర్చకులు శ్యాంసుందర్‌శర్మ ఆధ్వర్యంలో మాజీ ఎంపీపీ దేవశంకర్ దంపతులు, బొల్లబోయిన రమణ దంపతులు ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం నిర్వహించారు. గని గ్రామంలో ఓంకారమయ్య ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణణ ఘనంగా చేపట్టారు. సాయంత్రం పల్లకిసేవ కార్యక్రమం చేశారు. గడివేములలో శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ఉదయం నుంచి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ వేదబ్రాహ్మణులచే కళ్యాణం వేడుకల్లో మొట్టమొదటిగా గణపతిపూజ నిర్వహించారు. అనంతరం స్వామివారికి యజ్ఞోపవీతం, సీతారామచంద్రస్వామి వారికి కంకణధారణ, పూలమాల ఉత్సవం పుష్పమాల పుష్పోత్సవం వేదమంత్రాల మధ్య ఆధ్యాత్మిక కళ్యాణోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. గడివేముల గ్రామానికి చెందిన బొంతల సుధాకర్, పుణ్యావతి దంపతులు సీతారామచంద్రస్వామి లోకకళ్యాణం కోసం స్వామి కళ్యాణానికి పెద్దలుగా కూర్చొని కళ్యాణ కార్యక్రమం అతయంత కమనీయంగా జరగడంలో ప్రధాన పాత్ర పోషించారు. ఆలయ ప్రధాన అర్చకులు కొండూరి ఆదినారాయణశర్మ కళ్యాణోత్సవ కార్యక్రమాన్ని వివరిస్తూ పూజ నిర్వహించారు. అనంతరం స్వామివారి కళ్యాణోత్సవం అత్యంత శోభాయమానంగా జరిగింది. సీతారామచంద్రస్వామి వారికి తలంబ్రాలు సమర్పణ కార్యక్రమం చేపట్టారు. శ్రీరామనవమి సందర్భంగా ఏర్పాటు చేసిన భజన కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. స్వామివారికి నివేదించిన తీర్థ ప్రసాదాలను ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు పంపిణీ చేశారు. అనంతరం లక్ష్మిచెన్నకేశవస్వామి ఆలయం వద్ద భక్తులకు పానకం పోయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ సభ్యులు ఈపూరి రాఘవేంద్ర, రాచమడుగు సతీష్‌కుమార్, నరహరి వెంకటేశ్వర్లు, ఈపూరి లక్ష్మినారాయణ, బొంతల సుధాకర్, భజన బృందం, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గోనెగండ్లలో వైభవంగా రాములోరి కల్యాణోత్సవం

**గోనెగండ్ల మార్చి 30 ప్రభాతవార్త :** శ్రీరామనవమి సందర్భంగా గోనెగండ్లలో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో వేడుకలు ఘనంగా జరిగాయి.శ్రీరాములోరి కల్యాణోత్సవం కనులపండుగా జరిగాయి.అభిజిత్ లగ్నం సమీపించడంతో మధ్యాహ్నం 12 గంటలకు సీతారాముల వారి శిరస్సులపై జీలకర్ర బెల్లం ఉంచి మంత్రోచ్చరణ చేశారు.మాంగల్యధారణ అంగరంగ వైభవంగా జరిగింది.అభిజిత్ లగ్నంలో జగన్మాత సీతమ్మ మెడలో శ్రీరామచంద్రుడు మాంగల్య ధారణ చేశారు.మేజర్ గ్రామ సర్పంచ్ పిహైమావతి చంద్రశేఖర్ దంపతులు తలంబ్రాలు సమర్పించారు.శ్రీరాముల స్వామి వారి కల్యాణాన్ని భక్తజనం కనులారా వీక్షించారు..గోనెగండ్లలోని వీరశైవ మఠం పీఠాధిపతి శివయ్య స్వామి సాయంత్రం పెద్ద ఎత్తున్న భక్తి శ్రద్దలతో పల్లకోత్సవం నిర్వహించారు.గోనెగండ్ల మండలంతో పాటు గాజులదిన్నె,కులుమాల,ఆలువాల, వేముగోడు, తిప్పనూరు,వీరంపల్లి,పుట్టపాశం,అగ్రహారం,బైలుప్పల,గంజహళ్లి,పెద్దమరివీడు,హెచ్ కైరవాడి, పెద్దనేలటూరు, గాజులదిన్నె గ్రామాల పెద్దఎత్తున దేవాలయాలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## అందరికి సీతారాముల అనుగ్రహము కలుగాలి

-బిసి ఇందిరమ్మ

**కోవెలకుంట్ల,మార్చి 30,ప్రభాతవార్త :** ్నియోజక వర్గంలో ఉన్న ప్రజలందరికి అ సీతారాముల అనుగ్రహము కలుగాలని బనగానసల్లె మాజీ యంయల్ఏ బిసి జనార్ధనరెడ్డి సతీమణి బిసి ఇందిరమ్మ అన్నారు. శ్రీరామ నవమి పండుగను పురస్కరించుకుని సంజామల మండలంలోని పేరుసోమల గ్రామంలోని శ్రీరామ దేవాలయం జరుగుతున్న సీతారాముల కళ్యాణమునకు హాజరు అయ్యారు.అక్కడి వేద పండితులు కళ్యాణము జరిపించగా అమె కళ్యాణ కార్యక్రమము తిలకించారు.అనంతరము అమె మాట్లాడుతూ ఈ కొత్త తెలుగు సంవత్సరములో నియోజక వర్గంలోని ప్రజలందరికి అ సీతారాముల అనుగ్రహము కలుగాలని వేడుకోవడము జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బెలుం సురేష్‌రెడ్డి, శివశంఖరరెడ్డి పాల్గొన్నారు.

## సీతారామాశ్రములో శ్రీరామనవిమి వేడుకలు

**గుల్లదుర్తి(కోవెలకుంట్ల),మార్చి 30,ప్రభాతవార్త :** కోవెలకుంట్ల సబ్ డివిజన్ పరిదిలోని గుల్లదుర్తిలోని సీతారామాశ్రమంలో శ్రీరామనవిమి వేడుకలు కునుల పండుగానిర్వహించారు.ఈ వేడుకలకు చుట్టు పక్కల ఉన్న మూడు నాల్గు నియోజకవర్గాల నుండి జనం తరలిరావమడుతో జరిగింది.గుల్లదుర్తిలో శ్రీరామనవిమి వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించడము జరుగుతుంది. భద్రాచలంలో ఏ సమయానికి సీతారామకళ్యాణము నిర్వహిస్తారో అదే సమయానికి ఇక్కడ కూడా నిర్వహించడము జరుగుతుంది.అందుకే గుల ్లదుర్తిలో శ్రీరామనవిమి వేడులకు అంత ప్రాదాన్యత ఉంది.సా ్వమివారి కళ్యాణము అనంతరము అన్నదాన కార్యక్రమము కూడా చేపట్టారు. ఈ వేడుకులకు పెద్ద సంఖ్యంలో హిళలు పాల్గొన్నారు.

## వంతెన నిర్మాణాలను పూర్తి చేయాలి

**కౌతాళం, మార్చి30, ప్రభాతవార్త ;** మండలంలోని బదినేహాల్ గ్రామంలో కంబళితాత దగ్గర, బాపురం వద్ద వంతెన నిర్మాణాలను వెంటనే పూర్తి చయాలని సీపీఎం పార్టీ నాయకులు, సీపీఎం పార్టీ మండల కన్వీనర్ మెలిగిరి ఈరన్న డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం వారు వంతెనలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాపురం నుంచి నదిచాగికి వెళ్లే వంతెన అధిక వర్షాలకు బ్రిడ్జి తెగిపోయి 20 సంవత్సరాలు తర్వాత నిధులు మంజూరైతే కాంట్రాక్టర్ పైపులువేసి పూర్తి మట్టి వేసి పూర్తి చేయకుండా పత్తా లేకుండా పోయాడన్నారు. ఇరు గ్రామాలకు వెళ్లే రహదారులు పూర్తి చేయాలన్నారు. బదినేహాల్ హైస్కూల్, కుంటనహాల్, ఉప్పరాల్ నుంచి పిల్లలు చదువుకోవడానికి బదినేహాల్‌కు వస్తున్నారన్నారు. బస్సు ఈ రహదారిలో నిలిచిపోవడంతో విద్యార్థులు చదువులు మధ్యలోనే ఆగిపోతున్నాయన్ననరు. ఆ గ్రామాల్లో వాహనాలు తిరగడం కూడా ఇబ్బందిగా మారిన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి వంతెనల నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు చాంద్‌బాషా, శంకర్, మాబాషా పాల్గొన్నారు.

## వినియోగదారుల మనస్సు దోచుకున్న బజాజ్ బైక్స్....

– కొత్త మోడల్స్‌ను ప్రారంభించిన టీడీపీ సీనియర్ నాయకులు ఉలిగయ్య

**కౌతాళం, మార్చి30, ప్రభాతవార్త ;** వినియోగదారులను ఆకర్షించేలా అత్యుత్తమైన టెక్నాలజీ ప్రమాణాలతో రూపుదిద్దుకున్న బజాజ్ బైక్స్ వినియోగదారుల మనస్సు దోచుకుని, టూ వీలర్ రంగంలో తనదైన ముద్ర వేసుకుందని మంత్రాలయం టీడీపీ సీనియర్ నాయకులు ఉలిగయ్య పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం శ్రీరామనవమి సందర్భంగా కౌతాళంలోని టీడీపీ కార్యకర్తలు కోతటి మూకన్నకు రూ.25 వేలు, కురువ రమేష్‌కు రూ.20 వేలు చొప్పున ఇద్దరికీ రూ.45 వేలను నూతన బైకులు కొనుగోలుకు టీడీపీ సీనియర్ నాయకులు ఉలిగయ్య ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తల సంక్షేమమే తమకు ధ్యేయమని, ప్రతిఒక్క కార్యకర్తకు అన్నివేళలా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ అరాచక పాలనలో ఎవరూ అధైర్యపడవద్దని, 2024లో వచ్చేది టీడీపీ పార్టీనేనని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కౌతాళం సీనియర్ నాయకులు నీలకంఠరెడ్డి, దేశాయి నరసింహమూర్తిస్వామి, కురువ శివకుమార్, కోతటి మూకన్న, కురువ రమేష్, సోమేష , టీఎన్ఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి చూడి రోహిత్, బసవరాజు, రౌదూరు బుడుదొడ్డి శ్రీరామ్, షేక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రామాలయంలో శ్రీరామ కళ్యాణం

**నంద్యాల హాస్పటల్, మార్చి, 30, ప్రభాతవార్తః** శ్రీరామ నవమి పర్వదిన పండుగ సందర్భంగా పట్టణంలోని రామాలయ ప్రాంగణంలో జరిగిన దివ్య సీతారాముల వారి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. శ్రీభగవత్ సేవా సమాజ్ అధ్వర్యంలో నిర్వాహకులు సముద్రాల సూరయ్య, వంకధార మధుసూధన్‌రావు, మాఘం గురుప్రసాద్, దేవరశెట్టి శ్రీనివాస్‌ల అధ్వర్యంలో కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. సీతమ్మవారి ఒడిబియ్యం కార్యక్రమాన్ని చేపట్టారు. పట్టాభిషేకం కార్యక్రమాన్ని రామాలయంలో కళ్యాణోత్సవానికి విశేష భక్తజన సందోహం మధ్య మంగళకరంగా జరిగింది. ద్రాక్ష, చెర్రిపండ్లతో సీతాలక్ష్మణ సమేత శ్రీ కోదండ రామస్వామి మూలవిరాట్‌లకు మునుపెప్పుడుచేయని విశేష అలంకరణలతో స్వామివార్ల దివ్యతేజస్సుతో భక్తులను అనుగ్రహించారు. సీతారాముల కళ్యాణం భక్త జన సందోహం మధ్య అట్టహాసంగా జరిగింది. వేదపండితుల మధ్య అమ్మవారికి తాళిబొట్టు కట్టి కళ్యాణం నిర్వహించారు. తాళిబొట్టును అందరు భక్తులు ఆశీర్వదించారు. పట్టణంలో అధిక సంఖ్యలో హాజరైన భక్తులు కళ్యాణమహోత్సవాన్ని చూసి ఆనందించారు.

## నేడు పేద ముస్లీం మహిళలకు చీరెల పంపిణి

**నంద్యాల, మార్చి, 30, ప్రభాతవార్తః** నంద్యాల జిల్లా వైయస్ఆర్ నగర్‌లోని 38వ వార్డులో శుక్రవారం మసీదుల మత పెద్దలకు, ప్రజలకు ఇఫ్తార్ విందు కార్యక్రమంతో పాటు రంజాన్ తోఫా ఇస్తున్నట్లు నిర్వాహకులు తాటికొండ బుగ్గరాముడు తెలిపారు. శుక్రవారం సాయంత్రం మసీదుల పెద్దలతో పాటు ప్రజలకు ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని ఇస్తున్నామన్నారు. అలాగే పేద ముస్లీం మహిళలకు 200 మందికి చీరెల పంపిణి కార్యక్రమంతో పాటు 100 కుటుంబాలకు రంజాన్ తోఫా కార్యక్రమం పంపిణికి ఏర్పాట్లు పూర్తిచేశామన్నారు. మత పెద్దలు, ప్రజలు పాల్గొనాలని నిర్వాహకులు తెలిపారు. సమావేశంలో తాటికొండ బుగ్గరాముడు, మహేష్‌బాబు, దేరెడ్డి శివనాగిరెడ్డి, కరెంటు శివారెడ్డి, పుల్లయ్య, బొందిలి విజయభాస్కర్, రాము, ముస్లీం మత పెద్దలు పాల్గొన్నారు.

## వెల్దుర్తి మండలంలో ఘనంగా సీతారాముల కళ్యాణం

**వెల్దుర్తి,మార్చి30,ప్రభాతవార్త :** వెల్దుర్తి మండలంలోని అన్ని గ్రామాల్లో గురువారం శ్రీరామనవమి పండుగ పురస్కరించుకొని సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు.వెల్దుర్తి రామాలయంలో గ్రామపెద్దలు,ప్రజలు, అశేషభక్తుల నడుమ వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య సీతారాముల కళ్యాణం జరిపించారు.ముందుగా సీతారాముల ఉత్సవ విగ్రహాలు పల్లకిలో పట్టణ పురవీధుల్లో మేళతాళాలతో ఊరేగింపు నిర్వహించారు.స్వామి కళ్యాణానికి వాల్మీకులు వి.యం.హరిసింహానాయుడు సోదరులు పూలతో డెకరేషన్ చేయించారు.పట్టణ సమీపంలోని తిక్కతాత ఆలయంలో రాముల వారి కళ్యాణం జరిపించారు.అదేవిధంగా మండలంలోని ఎస్.బోయినపల్లి గ్రామంలో గ్రామపెద్దలు కుటుంబసమేతంగా రాములవారి కళ్యాణోత్సవంలో పాల్గొని ప్రత్యేకపూజలు చేశారు.క్రిష్ణాపురం గ్రామంలో గ్రామసర ్పంచ్,పెద్దలు సీతారాముల కళ్యాణంను భక్తులతో కలిసి జరిపించారు.సమస్త ప్రజలు సుఖసంతోషాలతో జీవనం సాగించాలని అర్చకులు,వేదపండితులు ప్రత్యేక పూజలు జరిపించారు.భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.

## వాల్మీకుల చలో కర్నూలును విజయవంతం చేయండి

**వెల్దుర్తి,మార్చి30,ప్రభాతవార్త :** ఏప్రిల్ 2న వాల్మీకుల చలో కర్నూలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విఆర్‌పిఎస్ వ్యవస్థాపకుడు,జిల్లా గ్రంథాలయ అభివృద్ధి సంస్థ ఛైర్మెన్ సుభాష్‌చంద్రబోస్ అన్నారు.మండల కేంద్రమైన వెల్దుర్తికి గురువారం వచ్చిన ఆయన ముందుగా మండల వాల్మీకి సంక్షేమసంఘం నాయకులతో కలిసి వాల్మీకి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం వాల్మీకుల చలో కర్నూలు కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాల్మీకి,బోయలను ఎస్టీలుగా గుర్తిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసినందున ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కర్నూలు జడ్పీ ప్రాంగణం నుంచి గౌరీగోపాల్ హస్పిటల్ వద్ద గల వాల్మీకి విగ్రహం వరకు వేలాది మందితో మహాప్రదర్శన ఉంటుందన్నారు.ఈ కార్యక్రమానికి జిల్లాలోని ప్రముఖులు,ప్రజాప్రతినిధులు హాజరవుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలోవాల్మీకి సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు వి.యం.గోపినాథ్ నాయుడు, వైకాపా పట్టణ కార్యదర్శి వెంకటనాయుడు,హెల్పింగ్‌హ్యాండ్స్ అధ్యక్షులు వి.యం.హరిసింహానాయుడు,వాల్మీకి నాయకులు బోయపాటిశ్రీను,ప్రతాప్‌నాయుడు,చిన్నబాబు,హరి,సుధాకర్‌నాయుడు పాల్గొన్నారు.

## బషీర్‌కు ఆర్థిక సహాయం

**బనగానపల్లెరూరల్,మార్చి30,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని ఖాజీవాడకు చెందిన జట్కా ఇబ్రహీం కుమారుడు జటా ్క బషీర్ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ,బషీర్ ఎలాంటి పనిని చేయలేని స్థితిలో ఉండడంతో వారి కుటుంబం ఆర్థికంగా ఇబ్బందిపడుతుండేది.ఈ విషయం తెలుసుకున్న బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి బషీర్ కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని గురువారం బీసీ రాజారెడ్డి కార్యాలయం వద్ద అందజేశారు.అదే విధంగా బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ బషీర్ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బనగానపల్లె నియోజకవర్గ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు రాయలసీమ సలాం,వార్డుమెంబర్లు టిప్‌టాప్ కలాం,వెల్‌కం ఫోటోస్టూడియో అల్తాఫ్,హాజీ,అను,జహీర్, నాగేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామాంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి భూమిపూజ

**బనగానపల్లె,మార్చి30,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని భానుముక్కలలోని అవుకుమెట్ట బిల్డింగ్స్ అర్బన్ కాలనీలో గురువారం శ్రీ సీతారామాంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి భూమిపూజను నిర్వహించారు. బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ సీనియర్ నాయకులు కాటసాని ప్రసాదరెడ్డి భూమిపూజలో పాల్గొని శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా కాటసాని ప్రసాదరెడ్డి మాట్లాడుతూ శ్రీరామనవమి రోజునే శ్రీ సీతారామాంజనేయస్వామివార్ల ఆలయ నిర్మాణానికి భూమిపూజ నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు.కాలనీలో ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టడం అభినందనీయమని,ఆలయ నిర్మాణానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో 111బూత్,5వ సచివాలయ కన్వీనర్ పోలూరు కృష్ణ,తమ్ముడపల్లె సర్పంచ్ వెంకట్రామిరెడ్డి,వేములపాడు మాజీ సర్పంచ్ చిందుకూరు సుబ్రహ్మణ్యం,భానుముక్కల సొసైటీ ప్రెసిడెంట్ నీలి శ్రీనివాసులు,ఎంపిటిసి పోలూరు వెంకటసుబ్బయ్య,మాజీ ఎంపిటిసి ఈసారి ఎల్లయ్య,పుల్లారెడ్డి,కె.వెంకట్రామిరెడ్డి,గేడల విఘ్నేశ్వరుడు, ఆర్.రాజశేఖర్, ఎం.మద్దిలేటి,ఉప్పరి నెహ్రూ,ఎన్.శివప్రసాద్,బి.వి.రమణ,చాకలి వెంకటరమణ,చిందుకూరి రమేష్,వర్ర మదనకృష్ణ,దుర్గా ప్రసాద్,యాదయ్య,కిషోర్,ఎగ్గోని రవిచంద్ర,పోలూరు దస్తగిరి,ఈడిగ దేవి,సుధాకర్,వేణుగోపాల్,చాకలి దస్తగిరి,చాకలి నాగభూషణం,చాకలి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కల్యాణోత్సవం

**బనగానపల్లె,మార్చి30,ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని యాగంటిపల్లె గ్రామంలో శ్రీ సీతారాముల కల్యాణం శాస్త్రోక్తంగా మరియు వైభవోపేతంగా గురువారం నిర్వహించడం జరిగింది.ముందుగా గ్రామంలోని ప్రజలు,గ్రామపెద్దలు మంగళవాయిద్యాలతో విశ్వబ్రాహ్మణుల ఇంటి నుండి పెళ్లిపీటలను తీసుకుని రావడం జరిగింది.అనంతరం అటూ శ్రీరాముని వైపు బండి మౌలీశ్వరరెడ్డి దంపతులు,సీతమ్మ వైపు సర్వేపల్లి మధుసూదన్‌రెడ్డి దంపతులు కూర్చొని కల్యాణం ప్రారంభించారు.అదే విధంగా ఈ కల్యాణాన్ని తిలకించేందుకు గ్రామంలోని మహిళలు పెద్దసంఖ్యలో హాజరయ్యారు.అనంతరం అక్కడికి వచ్చిన ప్రజలకు,భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో కేజీఆర్ విద్యాసంస్థల అధినేత కంకర రామచంద్రారెడ్డి, గ్రామపెద్దలు బండి ప్రతాపరెడ్డి,నాగసుబ్బారెడ్డి,యామ రామకృష్ణారెడ్డి,సోమన్నగారి రామకృష్ణారెడ్డి,బండి భాస్కర్‌రెడ్డి,యామ చిన్నపుల్లారెడ్డి,గ్రామంలోని మహిళలు,యువకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీరామనవమి కళ్యాణ వేడుకలు

**క్రిష్ణగిరి, మార్చి30(ప్రభాతవార్త):** మండల పరిధిలోని టి.గోకులపాడు, పెనుమాడ, కంబాలపాడు, ఎరుకలచెరువు, చుంచుఎర్రగుడి తదితర గ్రామాలలో సీతారాముల కళ్యాణోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. రాముల వారిని పెండ్లి కుమారునిగా, సీతమ్మను పెళ్లి కుమార్తెగా అలకరించి వేదపండితులు మంత్రోక్షరాల నడుమ ముత్యాల తలంబ్రాలతో వివాహ వేడుకను నిర్వహించారు. కళ్యాణోత్సవ అనంతరం సీతారాముల విగ్రహమూర్తులను పల్లకిలో ఉంచి ఊరేగింపు చేశారు. శ్రీసీతారాముల కళ్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులకు పూజ ప్రసాదాలతో పాటు అన్నదాన వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## భవన నిర్మాణ కార్మికుడు మృతి

**కౌతాళం, మార్చి30, ప్రభాతవార్త ;** కౌతాళంలోని వడ్డే వీధికి చెందిన వడ్డే తాయన్న అనే భవన నిర్మాణ కార్మికులు కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రిలో మృతిచెందాడు. ఆయనకు గత ఆరు నెలల నుంచి ఆరోగ్యం సరిగా లేక ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతిచెందాడు. మృతివార్త తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి రాజబాబు ఆవేదన వ్యక్తం చేశారు. బాధితా కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని కోరారు. మృతుడికి భార్య, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారని, ఇంటికి పెద్దదిక్కును కోల్పోవడంతో రోధిస్తున్నారని వాపోయారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు బోయ రామకృష్ణ, వడ్డే నరసప్ప, వడ్డే తాయన్న, ఎస్సీ సెల్ మండల నాయకులు గాబ్రియేల్, అమ్రేష్, భవన నిర్మాణ కార్మికులకు బాధితా కుటుంబాన్ని పరామర్శించారు.

## నాడు-నేడు కింద పనులను వెంటనే ప్రారంభించాలి

**ఓర్వకల్, మార్చి30, ప్రభాతవార్త ;** మండలంలోని వెంకటాపురం గ్రామంలో శిథిలావస్థకు చేరిన మండల పరిషత్ పాఠశాలను గురువారం సీఐటీయూ మండల అధ్యక్ష కార్యదర్శులు జి.శ్రీధర్, ఎస్.షాజహాన్ పరిశీలించారు.వారు మాట్లాడుతూ మండలంలోని వెంకటాపురం, ఓర్వకల్, ఉయ్యాలవాడ, నన్నూరు దళిత కాలనీలో పాఠశాలలు నాడు-నేడు కింద అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ఉపాధ్యాయులకు మరుగుదొడ్లు కూడా లేని పరిస్థితి నెలకొందన్నారు. మరి పిల్లలకు కనీస సౌకర్యాలు అనే పరిస్థితి చాలా అధ్వానంగా మారిందన్నారు. పాఠశాలలో పైకప్పులు ఊడి పిల్లల మీద పడే ప్రమాదం ఉందన్నారు. కావునా ఇప్పటికైనా అధికారులు స్పందించి నాడు నేడు కింద శిథిలావస్థకు చేరినటువంటి మండలంలోని పాఠశాలలను అభివృద్ధి చేయాలని వారు కోరారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. మండల నాయకులు సుధాకర్, మద్దిలేటి పాల్గొన్నారు.

## ఘనంగా జోలాపురం గ్రామంలో శ్రీరామనవమి వేడుకలు

**బనగానపల్లెరూరల్,మార్చి30,ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని జోలాపురం గ్రామంలో గురువారం శ్రీరామనవమి వేడుకలు శాస్త్రోక్తంగా మరియు వైభవోపేతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఉదయం శ్రీ సీతారామలక్ష్మణ ప్రతిమలను ప్రత్యేకంగా అలంకరించి గ్రామపెద్దల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అదే విధంగా శ్రీ సీతారాముల ఆలయంతోపాటు శ్రీ ఆంజనేయస్వామి ఆలయాన్ని కూడా ప్రత్యేకంగా అలంకరించి స్వామివారికి పూజలు నిర్వహించారు.అనంతరం పండుగ సందర్భంగా చెక్కభజన వలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి పల్లకిలో ఉంచి గ్రామోత్సవం నిర్వహించారు.వేడుకలను తిలకించేందుకు వచ్చిన భక్తులకు అన్నదాన వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు,ప్రజలు, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## అదృశ్యమైన వ్యక్తి మృతదేహం లభ్యం

**కొత్తపల్లి,మార్చి 30, ప్రభాతవార్త:** ఈ నెల 14వ తేదీన అదృశ్యమైన నందికుంట గ్రామానికి చెందిన నిమ్మల వెంకటేశ్వర్లు(32) అనే వ్యక్తి మృతదేహం గురువారం దుద్యాల సమీపంలో భవనాసి వాగులో మృతదేహం లభ్యమైంది. తన భర్త కనిపించడంలేదని మృతుని భార్య శివమ్మ కొత్తపల్లి పోలీసు స్టేషన్‌లో ఈ నెల 17వ తేదీన ఫిర్యాదు చేసింది.దీంతో ఎస్సైముబీనాతాజ్ విచారణ చేపట్టారు. నిమ్మల వెంకటేశ్వర్లు అదృశ్యమైన రోజు రాత్రి పాలెంచెరువు గూడెంకు చెందిన కొంత మంది ఆమె భర్తకు పోన్ చేసి పిలిచారని శివమ్మ ఇచ్చిన సమాచారంతో పోలీసులు పాలెంచెరువు గూడెంకు చెందిన లింగన్న, అంకమ్మ, లక్ష్మిలను విచారించగా నందికుంట సమీపంలోని పొలాల్లో కూరగాయలు తెచ్చుకునేందుకు వెళ్ళి ఆ పొలంలో కాపలాదారుడు అటవి పందుల కోసం పెట్టిన విద్యుత్ ఉచ్చు తగులుకొని మంటలు రావడంతో మృతుడితో వచ్చిన వారు పరారు అయ్యారు. ఆరోజు నుంచి పొలం కాపలాదారుడు దుర్గారావు కనపడకుండా పోఆడు. అతనిని గురువారం అదుపులోకి తీసుకొని విచారించగా దుద్యాల సమీపంలోని భవనాసివాగులో మృత దేహం లభ్యమయిందని ఆత్మకూరు సిఐ సుబ్రమణ్యం తెలిపారు. దుర్గారావుపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లుగా తెలిపారు. తన భర్తను పాలెంచెరువు గూడెం వాసు హాత్య చేసి ఉంటారేమోనని మృతుని భార్య తెలిపారు.

## వైభవంగా శ్రీరామ కళ్యాణమహోత్సవం

**నంద్యాల టెక్కె, మార్చి, 30, ప్రభాతవార్తః** నంద్యాల పట్టణం నాగులకుంట రోడ్డు వెలసిన శ్రీ షిర్డిసాయిబాబా దేవాలయంలో శ్రీరాముని కళ్యాణ మహోత్సవం గురువారం వైభవంగా నిర్వహించారు. ఆలయ అధ్యక్షులు పాలూరు నాగరాజు, సభ్యులు అధ్వర్యంలో నిర్వహించిన శ్రీరాముని కళ్యాణమహోత్సవంలో వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. కన్నులపండువగా జరిగిన కళ్యాణమహోత్సవాన్ని వేలాది మంది భక్తులు వీక్షించి స్వామివారి ప్రసాదాలను స్వీకరించారు. ఈసందర్భంగా సాయిబాబా దేవస్థానం అధ్యక్షులు పాలూరు నాగరాజు మాట్లాడుతూ శ్రీరామనవమిని పురష్కరించుకొని ఏర్పాటు చేసిన కళ్యాణమహోత్సవంలో వేలాది మంది భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారని తెలిపారు. గురువారం సాయంత్రం శ్రీరాముని పట్టాభిషేకం నిర్వహించారు. పట్టాభిషేక మహోత్సవ కార్యక్రమంలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

## హమాలిల సమస్యలు ఎమ్మెల్యే చొరవతో పరిష్కారం

**నంద్యాల క్రైం, మార్చి, 30, ప్రభాతవార్తః** రైల్వే వ్యాగన్ల ద్వారా వచ్చే ధాన్యం నేరుగా సిడబ్ల్యుసి గోడౌన్లకు చేరేదని ఈమధ్య కాలంలో ప్రైవేట్ గోడౌన్లలో ధాన్యాన్ని నిలిపే ప్ర క్రియ ఉండడం ద్వారా హామాలీల ఇబ్బందిపడే పరిస్థితి నెలకొందని సిడబ్ల్యుసి గోడౌన్ హామాలీలు గురువారం ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డికి విన్నవించుకున్నారు. స్పందించిన సంబంధిత అధికారులతో మాటా ్లడి సమస్యను పరిష్కరించారు. ఈసందర్భంగా హామాలీలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతూ ఆయనను ఘనంగా సన్మానించారు.

## నంద్యాల్లో వ్యక్తిని నమ్మించి మోసం

– క్షణాల్లో పట్టుకున్న పోలీసులు

**నంద్యాల క్రైం, మార్చి, 30, ప్రభాతవార్తః** నంద్యాల్లో నమ్మించి మోసాలు, అపై మోసగాళ్ల ముఠా పరార్ గురువారం నంద్యాల్లో చోటుచేసుకున్న సంఘటన జరిగింది. వివరాల్లోకి వెళ్లితే కడప జిల్లాకు చెందిన దస్తగిరిని అదే కడప, నంద్యాల, వైజాగ్‌కు చెందిన ముఠా దొంగలు తక్కువ ధరకు బంగారు ఇస్తామని మాయమాటలతో నమ్మ బలికి రూ.9 లక్షలు తీసుకురమ్మని దస్తగిరికి చెప్పారు. నంద్యాల శివారు ప్రాంతంలో పివి నగర్ మలుపుదగ్గర దస్తగిరి రూ.9 లక్షలు తీసుకువచ్చి ఇచ్చారు. బంగారు ఇవ్వమని సదరుకు ఇవ్వకపోగ దస్తగిరిపై దాడిచేసి కొట్టి పరార్ అయ్యారు. వెంటనే బాధితుడు నంద్యాల తాలూక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. జిల్లా ఎస్పీ రఘువీంరెడ్డి అదేశాల మేరకు, డిఎస్పీ పర్యవేక్షణలో చుట్టుపక్కల ప్రాంతాలకు సమాచారాన్ని చేరవేశారు.సిప్ట్‌కారుతో గడివేముల వైపు వెళ్లిందని తెలిసిన పోలీసులు గడిగరేవుల దగ్గర మోసగాళ్ళ ముఠా పోలీసులకు పట్టుపడ్డారు. ఈసంఘటనపై పోలీసులు తక్షణ చర్యలు తీసుకోని పట్టుబడడంతో బాధితుడు ఊపిరిపీల్చుకున్నారు. సదరు కారును, సిఫ్ట్‌కారును, నగదును పోలీసులు స్వాధీనం చేసుకొని విచారణ చేపట్టారు.

## ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

**నంద్యాల టెక్కె, మార్చి, 30, ప్రభాతవార్తః** నంద్యాల పట్టణం బస్టాండ్ సమీపంలోని బయటిపేట ప్రాంతంలో వెలసిన శ్రీఆంజనేయ కోదండరామస్వామి దేవస్థానంలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. దేవస్థానం ఇట రామాంజనేయశర్మ ఆధ్వర్యంలో శ్రీరాముని కళ్యాణ మహోత్సవం కన్నులపండువగా నిర్వహించారు. వేలాది మంది భక్తులు పాల్గొని కళ్యాణమహోత్సవాన్ని దేవదేవుని అశీస్సులకు పాత్రులయ్యారు. ఈసందర్భంగా భక్తులకు ్రపసాదవితరణ చేశారు. ఈఒ రామాంజనేయశర్మ మాట్లాడుతూ నేడు సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. శోభకృత్ నామ సంవత్సరం త్రేతాయుగంలో సీతాదేవి జన్మించిన ఏడాది ఇదేనని వివరించారు.

## ఏప్రిల్ 4 వరకు దరఖాస్తుల నమోదుకు అవకాశం

-ఏప్రిల్ 16న గురుకుల పాఠశాల ప్రవేశపరీక్ష

**నంద్యాల విద్య, మార్చి, 30, ప్రభాతవార్తః** నంద్యాల జిల్లాలోని బిసి సంక్షేమ శాఖ అధ్వర్యంలో కొనసాగుతున్న మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల విద్యాలయాల్లో 5వ తరగతి ప్రవేశాలకు ఏప్రిల్ 16వ తేది ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు జిల్లా బిసి వేల్ఫేర్ అధికారి లక్ష్మీదేవి తెలిపారు. బుధవారం విలేఖరులతో మాట్లాడుతూ ఈపరీక్షకు 4వ తరగతి పాస్ అయిన విద్యార్థులు అర్హులన్నారు. నంద్యాల జిల్లాలో మరో నాలుగు కొత్త పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నంద్యాల్లో బొమ్మలసత్రంలో ఇంటిగ్రేటెడ్ బిసి బాలికల హాస్టల్, ఆళ్లగడ్డలోని బస్టాండ్‌కు సమీపాన వున్న కడప రోడ్డులో బిసి బాలికల హాస్టల్, బనగానపల్లె ్లలో ఎస్ఆర్‌బిసి పక్కనున్న బిసి బాలికల హాస్టల్‌లో, హరిత జూనియర్ కళాశాల యాగంటి రోడ్డులోని వున్నా, బేతంచెర్లలో వెలుగు అఫీసు దగ్గరలో ఉన్న బాలికల హాస్టల్‌లో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కొత్తగా గుర్తించిన ఈకేంద్రాల్లో 700 మంది విద్యార్థులు పరీక్షలు రాసేందుకు అవకాశం కల్పిస్తున్నామన్నారు ఏప్రిల్ 4 వరకు ప్రవేశపరీక్షకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉందని బిసి విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రవేశపరీక్షకు దరఖాస్తు చేసుకునేందుకు వెబ్‌సైట్ ద్వారా వివరాలు నమోదు చేయాలని లక్ష్మీదేవి తెలిపారు.

## అధునిక వైద్యచికిత్సకు ఎంతో ఉపయోగకరం

– వైద్య విద్యాసదస్సు విజయవంతం : ఐఎంఏ రాష్ట్రశాఖ అధ్యక్షులు

**నంద్యాల, మార్చి, 30, ప్రభాతవార్తః** భారతీయ వైద్యసంఘం నంద్యాల శాఖ తిరుమల పునీత్ ఈఎన్‌టి స్కిన్ అసుపత్రి సంయుక్త అధ్వర్యంలో చెవి, ముక్కు, గొంతుల వైద్యసదస్సును నిర్వహించారు. ఐఎంఏ రాష్ట్రశాఖ అధ్యక్షులు డా.రవికృష్ణ నంద్యాల శాఖ అధ్యక్షులు జప్రుల్లా అధ్యక్షతన జరిగిన ఈసదస్సుకు డా.అనిల్ కుమార్, డా.హరితల నిర్వహణలో సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా డా.రవికృష్ణ మాట్లాడుతూ వైద్యరంగంలో వస్తున్న అధునిక మార్పులు, నూతన వైద్య విధానాలు వైద్యులకు వివరించడానికి నిరంతరం వైద్యసదస్సులు ఏర్పాటు అవసరమని పేర్కొన్నారు. సదస్సులో పాల్గొన్న వైద్యులు తమ వైద్యపరిజ్ఞానాన్ని ఎంచుకోవడం ద్వారా మరింత మెరుగైన అధునిక వైద్యాన్ని అందించడం అస్కారం ఏర్పడుతుంది. రాష్ట్రమంతా ప్రాంతీయ వైద్య విజ్ఞాన సదస్సులు నిర్వహిస్తున్నామని అందులో భాగంగా గురువారం ఈసదస్సు నిర్వహించామన్నారు. చెవి, ముక్కు, గొంతు వైద్య నిపుణులు డా.అనిల్‌కుమార్ మాట్లాడుతూ హఠాత్తుగా సంభవించే వినికిడి లోపాలు అనే అంశంపై ప్రసంగించారు. మల్లారెడ్డి వైద్యకళాశాల ప్రధాన అచార్యులు శాఖాధిపతి డా.రామకృష్ణ కళ్లు తిరిగి పడిపోయినట్లు అనే అంశంపై చర్చ నిర్వహించారు. నంద్యాల ఈఎన్‌టి స్పెషలిస్టు డా.మధుసూధన్‌రావు, నరాల నిపుణులు డా.వరదరాజులు, శస్త్రచికిత్స నిపుణులు డా.సహదేవుడు, గుండెజబ్బుల నిపుణులు డా.క్రాంతి చైతన్య, అర్థోపెడిక్ నిపుణులు డా.శ్రీధర్‌రెడ్డి వివిధ అంశాలపై చర్చించి చర్చలో పాల్గొన్న వైద్యులకు సందేహాలను నివృత్తి చేశారు. ఏపీ మెడికల్ కౌన్సిల్ సదస్సుకు నిరంతరం వైద్యవిద్య పాయింట్లను కేటాయించారన్నారు. సమావేశంలో డాక్టర్లు రామకృష్ణ, జ్యోతి రామకృష్ణ, విజయభాస్కర్‌రెడ్డి, చంద్రశేఖర్, అనిల్, మధుసూధన్‌రెడ్డి, రవిబాబు, వసుధ, నాగమణి, నర్మద, మాధవిలు పాల్గొన్నారు. హాజరైన వైద్యులకు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు.

## చిందేపల్లిలో జనసేన నాయకుల అక్రమ అరెస్టులు దారుణం



**ఆదోని,మార్చి 30,ప్రభాతవార్త :** చిందేపల్లిలో జనసేన నాయకుల అక్రమ అరెస్టులు దారుణమని జనసేన నాయకులు ఎం తాహెర్‌వలి,రేణువర్మ, మహేష్ యాదవ్,పులి రాజులు అన్నారు. గురువారం స్థానిక అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన చేపట్టారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ చిందేపల్లిలో దీక్షకు మద్దతుగా ఆదోని జనసేన పార్టీ నిరసన వ్యక్తం చేయడం జరిగిందన్నారు. 17గ్రామాలకు అంతరాయం కలిగిస్తున్న గోడను తొలగించాలని చాలా రోజుల నుండి అధికారులను వేడుకున్నా నిర్లక్ష్యం చేయడంతో రిలే దీక్షలు చేయడం జరిగిందన్నారు. అయినా ప్రభుత్వం స్పందించకపోవడంతో శ్రీకాళహస్తి జనసేన నియోజకవర్గ ఇంచార్జ వినుత కోట నిరవధిక దీక్ష చేపట్టారు. 72గంటల తర్వాత ప్రభుత్వం ఏమాత్రం కూడా హామీ ఇవ్వకుండ ఈ దీక్షను భగ్నం చేయడం,అక్రమ కేసులు పెట్టడం,దీక్ష చేస్తున్న నాయకులు,ప్రజలను లాఠీలతో చెదరగొడుతున్న సంఘటన చూస్తే వైసిపి ప్రభుత్వం పూర్తిగా ప్రైవేటు కంపెనీకి మద్దతుగా వ్యవహరించడం చాలా దుర్మార్గమన్నారు. తక్షణమే సమస్యను పరిష్కరించాలని అలాగే దీక్ష చేస్తున్న జనసేన నాయకులపై అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో జనసేన నాయకులు గాజుల రాజశేఖర్,ప్రకాష్,శ్యామ్,నెల్లిబండ రాజశేఖర్,చిరుత రాజశేఖర్, జయరాం,అయ్యప్ప,ఉరుకుందు,విజయ్,రాకేష్, మంచాల రాజు,భీమయ్య,వీరేష్,సత్యం,నరసన్న తదితరులు పాల్గొన్నారు.

## అంతర్‌రాష్ట్ర హోం టీమ్స్ కబడ్డీ విజేత గోనెగండ్ల

**దేవనకొండ,మార్చి 30,ప్రభాతవార్త :** మండల పరిధిలోని గుండ్లకొండ గ్రామంలో శ్రీరామనవమి సందర్బంగా నిర్వహించిన అంతర్‌రాష్ట్ర హోమ్ టీమ్స్ కబడ్డీ పోటీల్లో మొదటి విజేతగా గోనెగండ్ల జట్టు నిలిచింది. ఈ పోటీలకు మొత్తం 32జట్లు పాల్గొనగా మొదటి విజేతగా గోనెగండ్ల జట్టు,రెండో విజేతగా గుంతకల్ జట్టు,మూడో విజేతగా నిలిచింది. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ.30వేలు చిన్న బావుజీ అండ్ బ్రదర్స్ ఎంకె కొట్టాల,రెండో బహుమతి రూ.20వేలు గొర్ల లక్ష్మన్న కుమారుడు గొర్ల రంగడు గుండ్లకొండ,మూడో బహుమతి రూ.10వేలు ఈ సంజీవ్‌కుమార్ గౌడ్ అండ్ బ్రదర్స్ గుండ్లకొండ, నాల్గో బహుమతి రూ.5వేలు ఈ సంజీవ్ కుమార్‌గౌడ్ అండ్ బ్రదర్స్,గుండ్లకొండ వారు అందచేశారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి ఎస్ఐ భూపాలుడు,సర్పంచ్ ఫాతిమాబీ,వైసిపి నాయకులు గఫూర్ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు.

## ' కమనీయం శ్రీసీతారాముల కళ్యాణం

**కొలిమిగుండ్ల, మార్చి 30, ప్రభాతవార్త :** మేళతాళాలు, భజా భజంత్రీలు, భక్తుల కరతాళ ధ్వనుల మధ్య హిందువుల అరాధ్యదైవం శ్రీసీతారాముల కల్యాణ మహోత్సవాలు గురువారం వైభవంగా నిర్వహించారు. మండలం లోని వివిధగ్రామాలలో శ్రీరామనవమి వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. అంకిరెడ్డిపల్లె, బందార్లపల్లె, ఇటిక్యాల, కొలిమిగుండ్ల, మీర్జాపురం, ఎర్రగుడి, నాగిశెట్టిపల్లె, హనుమంతుగుండం తదితర గ్రామాల్లో శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవాలను ఘనంగా నిర్వహించారు. గ్రామ పెద్దల అధ్వర్యంలో వేద మంత్రోచ్చరణల మధ్య కళ్యాణోత్సవం నిర్వహించి, భకులకు అన్నదానం చేశారు. అనంతరం స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించిన పల్లకీలో గ్రామోత్సవం నిర్వహించారు.

## ఏప్రిల్ 5న జరుగు కార్మిక,కర్షక పోరాట ప్రదర్శన జయప్రదం చేయాలి

**దేవనకొండ,మార్చి 30,ప్రభాతవార్త :** పేద మధ్య తరగతి రైతుల బ్యాంకు రుణాలు మాఫీ చేయాలని ఏప్రిల్ 5వ తేదీన ఛలో ఢిల్లీలో జరిగే కార్మిక,కర్షక పోరాట ప్రదర్శనలో లక్షలాది మంది రైతులు పాల్గొని జయప్రదం చేయాలని ఏపి రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోటకొండ సూరి పిలుపునిచ్చారు. గురువారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ రైతుల ఆదాయాలను రెట్టింపు చేస్తామని అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వ,రైతు వ్యతిరేక విధానాలతో రైతు ఆత్మహత్యలకు పురిగొల్పుతోందన్నారు. రైతుల పంటకు మద్దతు ధర,పంటల సేకరణకు గ్యారెంటీ చేస్తూ చట్టం అమలు చేయాలని,పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలని,నష్టపోయిన పంటకు ఇన్సూరెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## కస్తూర్భాలో చేరేందుకు దరఖాస్తులు చేసుకోండి

**కొత్తపల్లి,మార్చి 90,ప్రభాతవార్త:** కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో 2023-2024 విద్యా సంవత్సరానికి ఆరవ తరగతి మరియు ఇంటర్మీడియెట్ 11వ తరగతి యం.పి.సి. గ్రూపు నందు చేరుటకు నోటిఫికేషన్ జారీ చేసినట్లుగా కేజీబివి ప్రిన్సిపాల్ ఎం.రామలక్ష్మమ్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు 7, 8,9 తరగతుల్లో మిగిలిన సీట్ల భర్తీ కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లుగా తెలిపారు. అనాధలు, బడి బయట పిల్లలు, డ్రాపౌట్స్, పేద ఎస్సీ, ఎసీఈ్ట, బీసి, మైనారీఈ్ట, బిపిఎల్,బాలికలు మాత్రమే దరఖాస్తులు చేసుకోవాలని ఆమె తెలిపారు. పూర్తి సమాచారానికి ఈ ఫోన్ నెం. 9550236666, 6309192187, 8328627299ను సంప్రదించాలని తెలిపారు.

## కబడీ క్రీడాకారులు గెలుపుఓటములు సమానంగా స్వీకరించాలి - మాజీ జెడ్పీటిసి



**పగిడ్యాల, మార్చి 30,ప్రభాతవార్త :** కబడీ క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలనీ మాజీ జెడ్పీటీసి పుల్యాల నాగిరెడ్డి, సర్పంచ్ పెరుమాల శేషన్న అన్నారు. శ్రీరామనవమి సందర్బంగా ఉమ్మడి కర్నూలు జిల్లా స్థాయి కబడీ పోటీలను మండల కేంద్రమైన పగిడ్యాలలో గురువారం తెల్లవారుఝామున ప్రారంభించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులలో దాగివున్న ప్రతిభను వెలికితీసేం దుకుగాను కబడీ పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. కబడీ పోటీలలో ఓడిపోయినంతమాత్రాన నిరాశచెందకూడదన్నారు. నేటి ఓటమి రేపటి విజయానికి సంకేతమనీ మాజీ జెడ్పీటిసి పుల్యాల నాగిరెడ్డి, సర్పంచ్ పెరుమాల శేషన్న అన్నారు. కబడీ పోటీలలో పాల్గొనేందుకు 42 కబడీ జట్లు పాల్గొన్నాయనీ నిర్వాహకులు తెలిపారు. వైకా పా నాయకులు పల్లె సత్యనారాయణరెడ్డి, బన్నూరు రాజశేఖరెడ్డి, రమేష్ రెడ్డి, లక్ష్మినారాయణరెడ్డి, జిఎం.రెడ్డి, జాతీయ కబడీ క్రీడాకారులు మోక్షేశ్వ రెడ్డి, పిఈటీలు రాగన్న, పిడి కృష్ణ, మహేష్, గ్రామపెద్దలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## నేడు మంత్రి రాక

**హాలహర్వి,మార్చి 30,ప్రభాతవార్త :** ప్రభుత్వం పొదుపుసంఘం సభ్యులకు ఆసరా పథకం కింద రుణమాఫీ చేసింది. వైఎస్సార్ ఆసరా చెక్కులు పంపిణీ చేయడానికి శుక్రవారం మండల కేంద్రమైన హాలహర్వికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం వస్తున్నట్లు ఆ పార్టీ మండల కన్వీనర్ భీమప్పచౌదరి,చింతకుంట సొసైటీ చైర్మన్ శ్రీనివాసులు,జడ్పిటిసి సభ్యులు లింగప్పలు తెలిపారు. మండలంలో వైఎస్సార్ ఆసరా కింద సిఎం జగన్ దాదాపు 20పొదుపు సంఘాలకు గాను రూ.2కోట్లకు పైగా రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. కావున ఆసరా చెక్కులు మంత్రి గుమ్మనూరు జయరాం చేతుల మీదుగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఆయా గ్రామాల పొదుపుసంఘం సభ్యులు తప్పక ఈ కార్యక్రమానికి హాజరు కావాలని కోరారు.

## ఘనంగా రుద్రమునిస్వామి ఆరాధనోత్సవం

**హాలహర్వి,మార్చి 30,ప్రభాతవార్త :** మండల పరిధిలోని నిట్రవట్టి గ్రామంలో శ్రీ రుద్రముని తాత పుణ్యఆరాధన మహోత్సవం గురువారం వైభవంగా జరిగింది. స్వామి వారికి రుద్రాభిషేకం, గంగపూజ,పంచామృతాభిషేకం, పుష్పాలంకరణ,మహామంగళారతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ ఆరాధనోత్సవంలో శ్రీ శంభులింగ శివాచార్యులు ఆధ్యాత్మిక భావాలపై భక్తులకు భోదించారు. ప్రతిఒక్కరు ఆధ్యాత్మిక భావాలు అలవరచుకుంటే మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆయన భక్తులకు తెలిపారు. ప్రతిఒక్కరు దైవ భక్తి మార్గంలో నడిచి దేవుడిని ఆరాధించాలని ఆయన భక్తులకు సూచించారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక భజన కార్యక్రమాలు నిర్వహించారు. రుద్రమునిస్వామి చిత్రపటాన్ని ఊరేగింపు నిర్వహించారు. ఆయా గ్రామాల భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి లింగప్ప,వైసిపి నాయకులు లక్ష్మన్న,గాదిలింగప్ప తదితరులున్నారు.

## ప్రాతకోటలో వైకాపా కార్యకర్త వెంకటరమణ గుండెపోటుతో మృతి

**పగిడ్యాల, మార్చి 30,ప్రభాతవార్త :** పగిడ్యాల మండలం పడమర ప్రాతకోటలో వైకాపా సీనియర్ కార్యకర్త వెల్దుర్తి వెంకటరమణ (56) గురువారం తెల్లవారుఝామున గుండెపోటుతో మృతి చెందారు. సమాచారం తెలియడంతో వైకాపా నాయకులు యర్రం వెంకటరెడ్డి, నంద్యాల జిల్లా ఎస్సీ సెల్ సగినేల వెంకటరమణ, మైనార్టీనాయకులు మసీదుల సుభాన్ మృతుడు వెంకటరమణ భౌతికాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళ్ళుఅర్పించారు. మృతికి సంతాపం తోపాటు కుటుంబసభ్యులకు ప్రగాఢసానుభూతి తెలిపారు. వెంకటరమణ మృతి సమాచారం ఎమ్మెల్యే తొగురు అర్థర్ తెలియజేయడంతో మృతికి సంతాపం తెలియజేయడంతోపాటు వారి కుటుంబానికి ప్రగాఢసానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే తొగురు అర్థర్ అదేశాలమేరకు వైకాపా నాయకులు రూ. 5000లు అర్థికసహాయం అందించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు తెలుగు వెంకటేశ్వర్లు, లక్ష్మన్న, స్థానిక వైకాపా కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ సీతారామంజనేయ స్వామి రథోత్సవం

**హొళగుంద,మార్చి 30,ప్రభాతవార్త :** మండల పరిధిలోని సులువాయి గ్రామంలో కొలిచేవారికి కొంగుబంగారంగా వెలుగొందుతున్న శ్రీ సీతారామాంజనేయస్వామి రథోత్సవం గురువారం అశేష భక్తజనం మధ్య అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ ప్రధాన అర్చకులు రంగస్వామి నేతృత్వంలో స్వామి వారికి అభిషేకం,ఆకుపూజ,కుంకుమార్చన, మహామంగళారతి తదితర విశిష్టపూజలు నిర్వహించి భక్తులు నైవేద్యాన్ని సమర్పించారు. శ్రీ సీతారామాంజనేయస్వామి రథోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై ఆలూరు తెదేపా మాజీ ఇంచార్జ వీరభద్రగౌడ్ పాల్గొని స్వామి వారికి మొక్కుబడులు తీర్చుకున్నారు. రథోత్సవం అనంతరం గ్రామంలో పెద్దల ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన బైలాట నాటకం చూపరులను ఆకట్టుకుంది. భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఫౌజియా కరీం ఫౌండేషన్ సేవలు మరువలేనివి

-జూనియర్ కళాశాలకు రూ.7,75,500లు




**వెలుగోడు,మార్చి 30,ప్రభాతవార్త:** ఫౌజియా కరీం ఫౌండేషన్ సేవలు మరువలేనివని కరస్పాండెట్ రత్నస్వామి అన్నారు. గురువారం నాడు స్థానిక జూనియర్ కళాశాల ఆవరణంలో ఫౌజియా కరీం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉర్దు జూనియర్ కళాశాల మొదటి మరియు ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు స్కాలర్ షిప్పులను అందజేశారు. ఉర్దు కళాశాలలో విధులు నిర్వహిస్తున్న ఆరు మంది ఉపాధ్యాయులకు ఒక్కొక్కరికి 81 వేలు చొప్పున రూ.4,86,000లు గౌరవవేతనంగా అందజేశారు. అదే విధంగా కళాశాల అభివృద్ధి కోసం లక్ష రూపాయలు, ప్రధమ సంవత్సర విద్యార్థులకు రూ.35500లు, ద్వితీయ సంవత్సర విద్యార్థులకు రూ.42000లు అతిథిదుల చేతుల మీదుగా ఫోబియా కరీం ఫౌండేషన్ చైర్మన్ విశ్రాంత ఛీఫ్ ఇంజనీరు మొల్ల అబ్దుల్ కరీం అందజేశారు. వెలుగోడు మరియు ఆత్మకూరు పట్టణాలలో ఉర్దు మీడియం జూనియర్ కళాశాల ఏర్పాటుకు అనుమతులు తీసుకొని ఏర్పాటుకు అబ్దుల్ కరీం అన్ని విధాల కృషి చేసి అనుమతులు తీసుకొని రావడం జరిగిందని రత్నస్వామి తెలిపారు. కళాశాలకు అనుమతి లభించినప్పటి నుండి ఆత్మకూరు, వెలుగోడు కళాశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు గౌరవ వేతనంతో పాటు కళాశాల అభివృద్ధి కోసం ఆర్థిక సహాయం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటు బుక్స్, స్కాలర్‌షిప్పు, బ్యాగులు అందిస్తున్నారన్నారు. అదే విధంగా వెలుగోడు పట్టణంలో మెడికల్ క్యాంప్ నిర్వహించి అందరి మన్ననలు పొందాలన్నారు. వారి కుమారులు అబ్దుల్‌కుదూష్ కూడ విద్యార్థుల అభివృద్ధి కోసం ముందుకు రావడం హార్షించదగ్గ విషయమన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, నసురుల్లాఖాన్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

**మద్దికెర,మార్చి 30,ప్రభాతవార్త :** మండలంలోని ఆయా గ్రామాల్లోని సీతారాముల ఆలయాల్లో కొలువైన శ్రీ సీతారాముల వారికి కళ్యాణ మహోత్సవ పూజలు నిర్వహించి శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో రామస్వామి దేవాలయం నందు సీతారాముల కళ్యాణం నిర్వహించి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అలాగే అంబేద్కర్‌నగర్ నందు సీతారామునికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన వసతి ఏర్పాటు చేశారు. సాయంత్రం స్వామి వారి చిత్రపటంతో పురవీధుల గుండా భాజాభజంత్రీలతో భజన బృందం వారిచేఊరేగింపు నిర్వహించడం జరిగింది.

## కేజీబివిలో ప్రవేశానికి దరఖాస్తుల స్వీకరణ

**వెలుగోడు,మార్చి 30,ప్రభాతవార్త:** కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం వెలుగోడు మండలం నందు ఆరవ తరగతి 40 సీట్లు, ఇంటర్మీడియెట్ (బైపిసి) నందు 40 సీట్లు ఖాళీగా ఉన్నాయని కావున 2023 ఏప్రిల్ 20వ తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఓ ప్రకటనలో తెలిపారు. వీటికి పేద ఎస్సీ,ఎస్టీ, బీసి, మైనార్టీ, బీపిఎల్ బాలికలు మాత్రమే దరఖాస్తులు చేసుకోవాలని అన్‌లైన్ దరఖాస్తులు మాత్రమే పరిగణంలోకి తీసుకొనబడుతాయని ప్రిన్సిపాల్ తెలిపారు. విద్యార్థి ఆధార్ కార్డు, స్టడిసర్టిఫికెట్, తల్లిదండ్రుల ఆధార్‌కార్డు, రేషన్ కార్డు, 5,10 చదివిన వివరాలు (స్కూలు మరియు మీడియం) విద్యార్థి ఫోటో ఉండాలన్నారు. వివరాలకు ఫోన్ నెం.9398276758,9642717748 సంప్రదించాలని తెలిపారు.

## వైభవంగా శ్రీసీతారాముల కళ్యాణం

**కొత్తపల్లి,మార్చి 90,ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎదురుపాడు గ్రామంలోని శ్రీచెన్నకేశవస్వామి ఆలయంలో శ్రీసీతారాముల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. గురువారం ఉదయం జలాభిషేకం, కుంకుమార్చన, అభిషేకం చేసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సీతారాముల ఉత్సవ మూర్తులకు శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కారించుకొని అశేష భక్త జనుల మధ్య పురోహితులు సాంప్రదాయబద్ధంగా, వేదమంత్రోచ్చరణలతో భాజభజంత్రీలతో స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులకు కన్నులపండుగలా కళ్యాణం చేయగా భక్తులు తలంబ్రాలు సమర్పించారు. ఆలయ ధర్మకర్తలు బలసాని రామలింగారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతు శుక్రవారం గ్రామంలో రథోత్సవం జరుగుతుందని తెలిపారు.

## ఏప్రిల్ 3న వైఎస్సార్ ఫించన్ కానుక

**మద్దికెర,మార్చి 30,ప్రభాతవార్త :** ఏప్రిల్ 3వ తేదీన వైఎస్సార్ ఫించన్ కానుక ఇవ్వడం జరుగుతుందని మండల ఎంపిడిఓ నరసింహామూర్తి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా ఏప్రిల్ నెలలో పంపిణీ చేయవలసిన ఫించన్లకు సంబంధించి కొన్ని అత్యవసర కారణాల వల్ల ఏప్రిల్ 3వ తేదీ నుంచి ఫించన్లు మొత్తం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఏప్రిల్ 1,2వ తేదీల్లో ప్రభుత్వ సెలవులు ఉండడంతో ఏప్రిల్ 3న విడుదల చేసిన మొత్తాన్ని పంపిణీ చేయబడుతుందని తెలిపారు.

## ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

**ఆలూరు రూరల్,మార్చి 30,ప్రభాతవార్త :** మండల పరిధిలోని ముద్దనగేరి, కమ్మరచేడు,మొలగవల్లి గ్రామాల్లో వెలసిన శ్రీ రాముని దేవాలయాల్లో శ్రీరామనవమి పర్వదినం సందర్బంగా సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ఆలూరు ఎంపిపి మాల రంగమ్మ,వైస్ ఎంపిపి శ్రీరాములు,సర్పంచ్‌లు సుధాకర్‌రెడ్డి, మోహన్‌రాజు, సుమతి దంపతులు,గ్రామపెద్దలు తిక్కప్పరెడ్డి,శ్రీధర్‌రెడ్డి,రామ్‌మోహన్, జెట్టెప్ప గారి వీరేష్‌లు శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొని సీతారాముల కళ్యాణం నిర్వహించారు. ముందుగా స్వామి వారికి ఆకుపూజ,కుంకుమార్చన,మహామంగళారతి తదితర ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించారు. అనంతరం వచ్చిన భక్తాదులు స్వామి వారికి తమ మొక్కుబడులు తీర్చుకున్నారు. శ్రీరామనవమి సందర్బంగా స్వామి వారికి ప్రత్యేక పూజల అనంతరం వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ నిర్వాహక సభ్యులు అన్నదాన వసతి,తీర్థప్రసాదాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## మహిళా పక్షపాతి సిఎం జగన్

**తుగ్గలి,మార్చి 30,ప్రభాతవార్త :** మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే ఆ కుటుంబం ఆర్థికంగా బలపడుతుందని జొన్నగిరి 5,6వ వైసిపి వార్డుమెంబర్లు జూటూరు సుంకులమ్మ,పైఇంటి కమలమ్మలు అన్నారు. ఈ సందర్బంగా గురువారం వారు మాట్లాడుతూ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు మహిళల అభ్యున్నతిని దృష్టిలో ఉంచుకుని రూపొందించారన్నారు. వైఎస్సార్ ఆసరా ద్వారా పొదుపు సంఘాలలోని అక్కచెల్లెమ్మలు ఆర్థికంగా బలపడాలని కోట్ల రూపాయలను వారి పారదర్శకంగా అకౌంట్‌లో వేయడం జరుగుతుందన్నారు. దీంతో మహిళలకు పెద్దపీఠ వేశారన్నారు. సిఎం జగన్ నిరంతరం మహిళల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్రంలో పాలన కొనసాగిస్తున్నారన్నారు. పేద,బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి అలుపెరుగని కృషి చేస్తున్న సిఎం జగనన్న పాలనకు అడుగడుగున అవాంతరాలు,ఇబ్బందులు పెడుతున్న టిడిపి పార్టీకి చెక్ పెట్టాల్సిన కీలక భాద్యత మహిళలపైనే ఉందన్నారు. తద్వారా రాబోయే ఎన్నికల్లో మన మహిళలందరు సిఎం జగనన్న వెంట ఉంటూ మళ్లీ జగనన్నను సిఎంగా అలాగే పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవమ్మను ఎమ్మెలే ్యగా గెలిపించుకునేందుకు ప్రతిఒక్కరు సంపూర్ణ మద్దతు,దీవెనలు అందివ్వాలని వారు కోరారు.

## వచ్చేది టిడిపి ప్రభుత్వమే..

**తుగ్గలి,మార్చి 30,ప్రభాతవార్త :** వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో అధికారం చేపట్టబోయేది టిడిపి ప్రభుత్వమేనని ఆ పార్టీ మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు, ఉపాధ్యక్షుడు వెంకట్‌రాముడుచౌదరిలు పేర్కొన్నారు. ఈ సందర్బంగా గురువారం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ పాలనతో ప్రజలు విసిగిపోయి ఉన్నారన్నారు. అందువల్ల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి బలపరిచిన అభ్యర్థులు గెలుపొందారని అలాగే ఎమ్మెల్యే కోటా..ఎమ్మెల్సీ ఎన్నికల్లో..టిడిపి అభ్యర్థి విజయం సాధించడంతో రాష్ట్రంలో మార్పు మొదలైందని అన్నారు. వైకాపా ప్రభుత్వం తిరిగి అధికారం కోసం రాష్ట్రంలో పలుచోట్ల అరాచకాలకు తెగబడుతున్నారని మండిపడ్డారు. వైకాపా ప్రభుత్వం అధికారాన్ని అడ్డం పెట్టుకుని కక్షపూరితంగా అణిచివేత దోరణిలో పాలన కొనసాగిస్తుందన్నారు. గత నాలుగేళ్లలో వైకాపా పాలనలో రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందన్నారు. మళ్లీ 2024లో చంద్రబాబు అధికారంలోకి వస్తేనే అభివృద్ధి జరుగుతుందని ప్రజలు నమ్ముతున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో తెదేపా అధికారం చేపట్టడం ఖాయమన్నారు. అనంతరం ప్రజలకు వారు శ్రీరాములనవమి శుభాకాంక్షలు తెలియజేశారు.

## మంచి మార్కులతో ఉత్తీర్ణతసాధించాలి - జెడ్పీటిసి పుల్యాల దివ్య

**పగిడ్యాల, మార్చి 30,ప్రభాతవార్త :** 10వతరగతి చదువుతున్న విద్యార్థినీలు మంచి మార్కులతో ఉత్తీర్ణతస్థాధించాలనీ జెడ్పీటిసి పుల్యాల దివ్య, మండల ఉపాధ్యక్షురాలు పల్లె అరుణమ్మ అన్నారు. పగిడ్యాల జెడ్పీ పాఠశాలలో గురువారం 10వ తరగతి చదువుతున్న విద్యార్థినీలకు పరీక్షలు రాసేందుకు గాను ప్యాడ్, పెన్నులు ఉచితంగా వైకాపా నాయకులు మాజీ పాఠశాల విద్యాకమిటీ చైర్మెన్ పల్లె సత్యనారాయణరెడ్డి జెడ్పీటిసి, మండల ఉపాధ్యక్షురాలు చేతులమీదుగా పంపిణీ చేయించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థినీలు మంచిమార్కులతో ఉత్తీర్ణతసాధం చినట్లైతే మంచి భవిషత్తువుంటుందన్నారు. పరీక్షలలో అందోళన చెందకుండా ప్రశాంతంగా ముందుగా మీకు వచ్చిన ప్రశ్నలకు జవాబులు రాసి మిగతా ప్రశ్నలకు అనంతరం రాయాలనీ, అన్నిప్రశ్నలు రాస్తే మంచి మార్కులు వస్తాయనీ విద్యార్థినీలకు జెడ్పీటిసి పుల్యాల దివ్య, మండల ఉపాధ్యక్షురాలు పల్లె అరుణమ్మ సూచించారు. ఈకార్యక్రమంలో బిలాల్, సుబ్బయ్య, విద్యార్థినీలు పాల్గొన్నారు.

## 'ఘనంగా శ్రీలక్ష్మీనరసింహుడి గ్రామోత్సవం

**కొలిమిగుండ్ల, మార్చి 30, ప్రభాతవార్త :** స్థానిక నృసింహ కొండపై వెలసిన శ్రీలక్ష్మీ నరసి ంహస్వామి గ్రామోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. శ్రీరామనవమి పర్వదినాన్ని పురష్కరించుకొని వేద పండితులు ఆలూరు నరసింహప్రసాద్, రాఘవేంద్రప్రసాద్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామపుర వీధుల్లో స్వామివారి ఉత్సవ విగ్రహాలను ఘనంగా గ్రామోత్సవం నిర్వహించారు. అలయ ప్రధాన అర్చకులు బూడిదపాటి రాఘవయ్య స్వామివారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వీధుల్లో భక్తులు స్వామివారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు.

## వైభవంగా శ్రీరామనవమి వేడుకలు

**హొళగుంద,మార్చి 30,ప్రభాతవార్త :** మండలంలో శ్రీరామనవమి వేడుకలను గురువారం మండల ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. హొళగుందలోని శ్రీరామ్‌నగర్ కొట్టాల్లో వెలసిన దేవాలయంలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మహిళలు, చిన్నారులు ఆకుపూజ,అభిషేకం,కుంకుమార్చన, బిల్వార్చన,మహామంగళారతి తదితర ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కుబడులు చెల్లించుకున్నారు. అనంతరం సీతారాముల కళ్యాణం కన్నుల పండుగలా జరిపించారు. విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శ్రీరామనవమి రోజున స్వామి వారిని స్మరించుకుని వారి దివ్య ఆశీస్సులతో ఆరోగ్యకరమైన,ఆనందమైన జీవితాన్ని ఆ దేవుడు ప్రసాదించాలని సీతారాముల చల్లనిచూపులు ప్రతి ఇంటా ఉండాలని,శాంతి సౌభాగ్యాలు ప్రసాదించాలని ప్రజలు,భక్తులు స్వామి వార్లను వేడుకున్నారు. ఈ పూజా కార్యక్రమం సొసైటీ కార్యదర్శి నీలకంఠ ఆద్వర్యంలో జరిగాయి.

## ముల్లోకాలు మురిసేలా రాములోరి కళ్యాణం



**తుగ్గలి,మార్చి 30,ప్రభాతవార్త :** స్వర్గం దిగొచ్చి భూలోకం వైకుం ఠమైంది వేదమంత్రోచ్చరణలు మిన్నంటగా..సమస్త మంగళ వాయిద్యాల మధ్య ముల్లోకాలు.. మురిసే విధంగా మూడుముళ్ల బంధంతో మండల కేంద్రమైన తుగ్గలిలోని శ్రీరాముల దేవాలయం లో శ్రీరాముడు సీతమ్మ తల్లి ఒక్కటైన మధుర క్షణాలు భక్తులను మంత్రముగ్దుల్ని చేసింది. సీతారాముల కళ్యాణ మహోత్సవం తుగ్గలితో పాటు మరికొన్ని గ్రామాల్లో అంగరంగ వైభవంగా జరిగింది. అలాగే సీతారాముల కళ్యాణ మహోత్సవం ఉదయం తుగ్గలిలోని స్వర్గీయ ప్రతాప్‌రెడ్డి,రమణారెడ్డి, శ్రీనివాసరెడ్డి,తుగ్గలి మోహన్‌రెడ్డి,రాజశేఖర్‌రెడ్డిల ఇంటి వద్ద నుండి కుటుంబ సభ్యులతో కలిసి అనేకమంది భక్తజన సంద్రోహం నడుమ మేళతాళాలతో దేవాలయానికి వెళ్లి కళశం సమర్పించారు. అలాగే తుగ్గలి నాగేంద్ర దంపతుల ఇంటి వద్ద నుండి సీతారాముల కళ్యాణ మహోత్సవానికి అత్యంత భక్తిశ్రద్ధలతో గ్రామ పెద్దలు,భక్తులతో కలిసి డప్పు,వాయిద్యాల మధ్య రాములోరి దేవాలయానికి వెళ్లి పట్టువస్త్రాలు,తలంబ్రాలు సమర్పించారు. వేదమంత్రాల నడుమ వేద మంత్రోచ్చరణలు మారుమోగుతుండగా రాములోరి కళ్యాణం కమనీయంగా భక్తులకు కన్నుల పండుగగా సాగింది. రాములోరి కళ్యాణాన్ని భక్తులు కల్లారా వీక్షించి పుణీతులయ్యారు. అనంతరం అధికారులు ,ప్రజాప్రతినిధులు,భక్తులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని దర్శించుకున్నారు. అలాగే సాయంత్రం గ్రామ సర్పంచ్ రామాంజనేయులు ఆద్వర్యంలో రాములోరి కళ్యాణ రథోత్సవం అశేష భక్తజనం నడుమ భక్తజన జయజయధ్వనాల మధ్య వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ తుగ్గలి ఎస్ఐ మల్లికార్జున తన సిబ్బందితో పటిష్ట బందోబస్తు నిర్వహించారు.

## అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం..!

**పత్తికొండ,మార్చి 30,ప్రభాతవార్త :** శ్రీరామనవమి పురస్కరించుకుని గురువారం సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. పట్టణంలోని గ్రామ పంచాయతీ సమీపంలో వెలసిన వాల్మీకి దేవాలయ ఆవరణలో సీతారాముల కళ్యాణోత్సవం వైభవంగా జరిగింది. భక్తులు భక్తిశ్రద్దలతో కళ్యాణోత్సవాలు నిర్వహించారు. ఉదయం దండల ఉత్సవాలు చేశారు. సాయిబాబా దేవాలయం సమీపం నుంచి ఉత్సవ మూర్తులతో ప్రదర్శనగా బయలుదేరి వాల్మీకి దేవాలయం చేరుకున్నారు. ఉదయం 7.30గంటలకు పంచామృతాభిషేకం చేశారు. వాల్మీకి రామాలయం కమిటీ చైర్మన్ శివశంకర్ నాయుడు,వాల్మీకి ఉదో ్యగస్తుల సంఘం నాయకుడు,ఏపిఎన్‌జీఓ తాలుక అధ్యక్షుడు ఆస్పరి సాయిబాబా ఆద్వర్యంలో స్వస్తి శ్రీ శుభకృత్ నామ సంవత్సర చైత్రమాస శుద్దనవి ఉదయం 11.27 గంటలకు మిథునలగ్న శుభ పుష్కరాంశ సుముహూర్తమున మాంగళ్యధారణ కౌసల్య సమేత దశరథ మహారాజు జేష్ట పుత్రుడు చిరంజీవి శ్రీరామచంద్రునకు సునాయన సమేత జనక మహారాజు ఏకైక పుత్రిక సీతాదేవితో పండితులు బాలయ్య స్వామి,చందు స్వామి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. సీతారాముల వధూవరుల తరుపున ఆస్పరి నరేంద్రబాబు దంపతులు,మనోహర దంపతుల సమక్షంలో కళ్యాణం నిర్వహించారు. సాయిబాబా ట్రస్ట్‌చైర్మన్ మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు నాగరత్నమ్మ,మాజీ వైస్ ఎంపిపి పల్లె ప్రతాప్‌రెడ్డి,నేత్ర జిల్లా కోఆర్డినేటర్ శ్రీకాంత్‌రెడ్డి,వాల్మీకి సంఘం నాయకులు కర్నూలు డాక్టర్ భవాణి ప్రసాద్,కర్నూలు కుబేర స్వామి కర్నూలు కృష్ణ,జయరాముడు,వాల్మీకి సంఘం నాయకుడు సుభాష్,బిటి గోవిందు,సోడాల రామాంజనేయులు,చక్రాల సుధాకర్,చుక్కప్ప నాయుడు,రాజు,ఆస్పరి రామచంద్ర,నాగశేషు,రంగన్న, ముద్దన్న,అజయ్,ఆర్‌ఎస్‌ఎల్ కృష్ణ,వైబిఆర్ రామచంద్ర,అర్కె రామకృష్ణ,వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా శ్రీభూలక్ష్మి చెన్నకేశవస్వామి వారల కళ్యాణం

**పగిడ్యాల, మార్చి 30,ప్రభాతవార్త :** స్వస్తిశ్రీ శ్రీశుభకృతు సంవత్సరం ఉత్తరాయణం వసంతరుతు చైత్ర శుద్ధ నవమి గురువారం మధ్యాహ్నం 12గంటల నుంచి 1గంటవరకు అభిజిత్ లగ్నముహూర్తములో శ్రీభూలక్ష్మి చెన్నకేశవస్వామి వారి, సీతారాములవారి కళ్యాణమహోత్సవం కన్నుల పండుగగా జరిగింది. మండల కేంద్రమైన పగిడ్యాలలో వెలసిన శ్రీభూలక్ష్మిచెన్నకేశవస్వామివారి అలయం అవరణంలో వైభవంగా కళ్యాణమహోత్సవం జరిగింది. మండుతున్న ఎండలను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేకంగా అలయఅవరణమంతా పందిరివేశారు. జనం నిలబడటానికి కూడా స్థలం లేకపోవడంతో సమీపంలో నుంచి కళ్యాణమహోత్సవ కార్యక్రమాన్ని తిలకించారు. కళ్యాణం తిలకించేందుకు సమీప గ్రామాల నుంచి అత్యధిక సంఖ్యలో జనం హాజరు కావడంతో అలయ అవరణమంతా కిక్కిరిసిపోయింది. మహిళలు అత్యధిక సంఖ్యలో హాజరుకావడం గమనార్హం. కళ్యాణ మహోత్సవం అనంతరం స్వామివారల తీర్థప్రసాదాలు, అన్నధానం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హౌసింగ్ కార్పోరేషన్ డైరెక్టరు గంగిరెడ్డిగారి రమదేవి, అలయకమిటీ చైర్మన్ బి.సుధాకరెడ్డి, ధర్మకర్తలు జి.మద్దిలేటిరెడ్డి, యం.రత్నమ్మ, పి.పద్మావతమ్మ, యం. కృష్ణవేణి, వై.నాగలక్ష్మమ్మ, యం.రమణయ్యశెట్టి, అర్చకులు వీరస్వామి, కార్యనిర్వాహణ అధికారి మోహన్, జెడ్పీటిసి పుల్యాల దివ్య, మండల ఉపాధ్యక్షురాలు పల్లె అరుణమ్మ, మాజీ జెడ్పీటిసి పుల్యాల నాగిరెడ్డి ,సర్పంచ్ పెరుమాల శేషన్న, వైకాపా నాయకులు పి.భూషిరెడ్డి, పల్లె సత్యనారాయణరెడ్డి, బన్నూరు రాజశేఖరెడ్డి, రాయపు గోవిందరెడ్డి, శ్రీశివానందభారతి స్వామి, రాయపు వెంకట్రామిరెడ్డి, బొగ్గుల శివారెడ్డి, రైతు కమిటీ సభ్యులు బొబ్బిటి నాగేశ్వరరెడ్డి, పెద్దిరెడ్డి. భాస్కరెడ్డి, గంగిరెడ్డిగారి లక్ష్మిరెడ్డి, పుల్యాల వాసురెడ్డి గ్రామపెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతికి రక్తదాన శిబిరం ఏర్పాటు

**మద్దికెర,మార్చి 30,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మద్దికెరలోని ఎస్‌సి కాలనీ నందు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని గోపి బ్లడ్ బ్యాంక్ సౌజన్యంతో అంబేద్కర్ జయంతి పురస్కరించుకుని రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు మండల ఎమ్మార్పిఎస్ నాయకులు రాఘవేంద్ర తెలిపారు. రక్తదాతలు ఈ రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేయాలన్నారు. రక్తదానం చేయడం వలన అనేక మంది ప్రాణాలను కాపాడిన వారవుతామన్నారు. అదేవిధంగా గ్రామస్థాయి నుండి తాలుక వరకు ఉన్నతస్థాయి,మేధావి వర్గం వారికి అదేరోజు సత్కరణ కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

## చిరుదాన్యాలతో ఆరోగ్యం పదిలం

**హొళగుంద,మార్చి 30,ప్రభాతవార్త :** చిరుదాన్యాలు తినడం వల్ల ఆరోగ్యం పదిలంగా ఉంటుందని ఐసిడిఎస్ ఆలూరు సిడిపిఒ లలిత,సూపర్‌వైజర్ షీబారాణిలు అన్నారు. ఈ సందర్బంగా ఎంపిడిఓ కార్యాలయంలో పోషణ పక్వాడ కార్యక్రమంపై అంగన్‌వాడి కార్యకర్తలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపిపి నూర్జహాన్,ఎంపిడిఓ దాసునాయక్,డాక్టర్ రాధలు హాజరయ్యారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గర్భిణులు,బాలింతలు, పోషకాల లేమితో భాదపడుతున్నారని వీరికి ఎన్నో పోషకాలు కలిగిన సజ్జలు,రాగులు,జొన్నలు,కొర్రలు,గోదుమలు తీసుకోవడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయన్నారు. సజ్జల్లో 100గ్రాముల్లో మాంసకృతులు 10.6,కనిజాలు 2.3,పీచు పదార్థాలు 1.3,ఇనుము 16.9,కాల్షియం 38,అలాగే 100గ్రాముల రాగుల్లో మాంసకృతులు 7.3,కనిజాలు 2.7,పీచు పదార్థాలు 3.6,ఇనుము 3.9,కాల్షియం 34,100గ్రాముల జొన్నల్లో మాంసకృతులు 10.4,కనిజాలు 1.6,పీచు పదార్థాలు 2,ఇనుము 5.4,కాల్షియం 25,100గ్రాముల కొర్రల్లో మాంసకృతులు 12.3,కనిజాలు 3.3,పీచు పదార్థాలు 8.0,ఇనుము 2.8,కాల్షియం 31,100 గ్రాముల గోదుమల్లో మాంసకృతులు 11.8,కనిజాలు 1.5,పీచు పదార్థాలు 1.2,ఇనుము 5.3,కాల్షియం 41 ఉంటుందని కావున వీటి తీసుకోవడం వల్ల త్వరగా జీర్ణమవుతాయి అలాగే శరీరానికి తగినంత నీరు అందిస్తుందన్నారు. ఆరోగ్యాన్ని,ఆయుష్యును పెంచుతూ మలబద్ధకాన్ని నిరోధిస్తాయన్నారు. మనసుకు అహ్లాదం,ప్రశాంతతను కలిగిస్తుందన్నారు. వీటిలో తక్కువ చక్కెర విలువలు ఉంటాయన్నారు. మైగ్రేన్,గుండెనొప్పి తదితర వ్యాధులను ఈ పదార్థాలతో నివారించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది శ్రీదేవి,మహిళా పోలీస్ అనసూయ,అంగన్‌వాడి కార్యకర్తలు,వైద్య సిబ్బంది తదితరులున్నారు.

## వాల్మీకుల చలో కర్నూలు కార్యక్రమానికి వేలాదిమంది తరలిరావాలి

**దేవనకొండ,మార్చి 30,ప్రభాతవార్త :** ఏప్రిల్ 2వ తేదీన వాల్మీకుల చలో కర్నూలు కార్యక్రమానికి ఉమ్మడి కర్నూలు,నంద్యాల జిల్లాల నుండి వేలాదిమంది వాల్మీకులు తరలిరావాలని విఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు సుభాష్ చంద్రబోస్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక గెస్ట్‌హౌస్‌లో వాల్మీకులతో చలో కర్నూలు వాల్మీకుల మహా ప్రదర్శన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్బంగా సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేర్చాలని విఆర్‌పిఎస్ ఆద్వర్యంలో అనేక అలుపెరుగని ఉద ్యమాలు చేపట్టామన్నారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో వాల్మీకులకు ఇచ్చిన హామీ మేరకు ఈ నెల 30వ తేదీన వాల్మీకి బోయలను ఎస్‌టిలుగా గుర్తిస్తూ అసెంబ్లీలో తీర్మాణం చేయడం జరిగిందని,సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి ప్రతి వాల్మీకి ముద్దుబిడ్డలు కృతజ్ఞతలు తెలుపుతూ ఏప్రిల్ 2వ తేదీన కర్నూలు జిల్లా పరిషత్ ప్రాంగణం నందు గౌరిగోపాల్ ఆసుపత్రి ముందున్న వాల్మీకి మహర్షి విగ్రహం వరకు వేలాదిమంది వాల్మీకులతో మహా ప్రదర్శన చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం సిఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తామన్నారు. విఆర్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కప్పట్రాళ్ల మల్లికార్జున,రాష్ట్ర అధికార ప్రతినిధి రామ్‌భీమ్ నాయుడు,జడ్పిటిసి రామకృష్ణ,విఆర్‌పిఎస్ మండల నాయకులు కందనాతి రంగన్న,మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు,రామాంజనేయులు ,టైలర్ లక్ష్మన్న,మద్దిలేటి,వైసిపి మండల గౌరవ అధ్యక్షులు యూసుఫ్ భాషా,వైకాపా కోకన్వీనర్ కబీర్,శేఖర్,శేఖన్న,సంజీవ, రాము,మహాలింగ,గిడ్డమ్మ, చెన్నప్ప,మునిరంగడు పాల్గొన్నారు.

## వాల్మీకి కృతజ్ఞత సభను విజయవంతం చేద్దాం

**ఆస్పరి,మార్చి 30,ప్రభాతవార్త :** కర్నూలు నగరంలో ఏప్రిల్ 2వ తేదీన జరిగే వాల్మీకుల కృతజ్ఞత సభకు ప్రతి వాల్మీకి పాల్గొని విజయవంతం చేద్దామని విఆర్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రామ్‌భీమ్ నాయుడు,సొసైటీ చైర్మన్ కట్టెల గోవర్థన్,వైసిపి మాజీ మండల కన్వీనర్ రామాంజనేయులు,కన్వీనర్ పెద్దయ్యాలు పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రమైన ఆస్పరిలో స్థానిక సొసైటీ కార్యాలయంలో సొసైటీ చైర్మన్ కట్టెల గోవర్థన్ ఆద్వర్యంలో వాల్మీకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో నాలుగు జిల్లాల్లోని వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేర్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అసెంబ్లీలో తీర్మాణం చేసి కేంద్రానికి పంపినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. వాల్మీకులు కూడా జగన్‌మోహన్‌రెడ్డికి వెన్నంటే ఉండి ఎస్‌టిలుగా గుర్తించేంతవరకు పోరాడుదామన్నారు. ఈ సమావేశంలో ఆస్పరి ఎంపిటిసి భర్త తిమ్మప్ప,న్యాయవాది రామాంజనేయులు,వీరేష్ వర్మ, రామాంజనేయులు,శ్రీరాములు,మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కల్యాణం

**అవుకు, మార్చి30, ప్రభాతవార్త:** అవుకు మండలంలోని గుండ్లశింగవరం గ్రామంలో శ్రీరామనవమి పండుగను పురస్కరించుకుని సీతారాముల కల్యాణ ఉత్సవాన్ని గుండ్లశింగవరం గ్రామపెద్దలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. సీతారాముల కల్యాణానికి బనగానపల్లె నియోజకవర్గ శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి ఆయన సతీమణి కాటసాని జయమ్మ చేతుల మీదుగా కల్యాణం రమణీయంగా నిర్వహించారు. సీతారాముల స్వామివారి కల్యాణోత్సవానికి బనగానపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆయన సతీమణి కాటసాని జయమ్మ దంపతులు పట్టువస్త్రాలతో, మేళతాళాలతో, భజాభజంత్రీలతో గ్రామంలో ఊరేగింపుగా సీతారాముల ఆలయం వరకు నిర్వహించి కల్యాణోత్సవంలో స్వామివారికి పట్టువస్త్రాలను సమర్పించారు. అలాగే గ్రామంలో మారెమ్మ ఆలయం, చెన్నకేశవస్వామి ఆలయంలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామస్తులతో మాట్లాడుతూ ప్రస్తుత సమస్యలు ఏమైనా ఉంటే వాటి గురించి ప్రజలను అడిగి తెలుసుకోవడం జరిగింది. అలాగే గ్రామంలో తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవాణి ట్రస్ట్ ఆధ్వర్యంలో మారెమ్మ స్వామి ఆలయం నిర్మించడం జరుగుతుందని అంతేకాకుండా చెన్నకేశవస్వామి ఆలయాన్ని కూడా నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ తన సొంత గ్రామమైనా గుండ్లశింగవరం గ్రామంలో సీతారామచంద్రుల స్వామివారి కల్యాణం తమ చేతుల మీదుగా కన్నులపండువగా జరిగిందని తెలియజేశారు. శ్రీరామనవమి సందర్భంగా స్వామివారి కల్యాణోత్సవం జరుపుకోవడం జరుగుతుందని ఈ ప్రాంత ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, పంటలు బాగా పండాలని, సకాలంలో వర్షాలు కురిసి రైతులు ఆనందంగా ఉండాలని సీతారాములస్వామి వారిని వేడుకోవడం జరిగిందని ఆయన తెలియజేశారు. గుండ్లశింగవరం గ్రామం తమ సొంత గ్రామం కాబట్టి గ్రామంలో రంగనాయకుల స్వామివారి ఆలయాన్ని రూ. 1.78కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగిందని త్వరలోనే ఆలయానికి భూమి పూజ నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఈ గ్రామంలో చాలా రోజుల నుంచి రంగనాయకులస్వామి ఆలయం శిథిలావస్థకు చేరుకోవడం జరిగిందని తెలియజేశారు. గుండ్లశింగవరం గ్రామంలో ప్రజలందరూ ఒకే మాట, ఒకే బాట, ఒకే అభివృద్ధి నినాదంతో ముందుకుపోవడం జరుగుతుందని తమ గ్రామం ఒక ఆదర్శ గ్రామమని ఈ సందర్భంగా తెలియజేశారు. గ్రామంలో గ్రామ పెద్దలు తమ కుటుంబ సభ్యులు అందరి సహకారంతో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేయడం జరుగుతుందని అందులో భాగంగానే గ్రామంలో డ్రైనేజీ లేకపోవడంతో డ్రైనేజీ వ్యవస్థకు శ్రీకారం చుట్టడం జరుగుతుందని తెలియజేశారు. ఇంకా అభివృద్ధి పనులు ఏమైనా ఉంటే అన్నింటిని కూడా గ్రామస్తులతో కలిసి అభివృద్ధి చేయడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బనగానపల్లె నియోజకవర్గ వైసీపీ యువనాయకులు కాటసాని ఓబుళరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు కాటసాని ప్రసాదరెడ్డి, అవుకు మండల వైసీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి, గుండ్లశింగవరం గ్రామ ఉపసర్పంచ్ ఆదినారాయణరెడ్డి, గుండ్లశింగవరం గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకుడు ఉమ్మడి పెద్దమునిరెడ్డి, ఉమ్మడి రాంపుల్లారెడ్డి, చిట్టెం మద్దిలేటిరెడ్డి, సంగిరెడ్డిగారి శివారెడ్డి, కాటసాని శివారెడ్డి, కాటసాని అంకాల్‌రెడ్డి, ఉమ్మడి పరమేశ్వరరెడ్డి, నారెడ్డి చెన్నఈశ్వర్‌రెడ్డి, నారెడ్డి శివశంకర్‌రెడ్డి, నారప్పగారి శివారెడ్డి, కాటసాని లక్ష్మీకాంతరెడ్డి, కసిరెడ్డి అయ్యప్పరెడ్డి, కోన రాంమోహన్‌రెడ్డి, గడ్డం చిన్న అంకాల్‌రెడ్డి, కాటసాని వెంకటేశ్వరరెడ్డి, కాటసాని హనుమంతరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



## వైభవంగా శ్రీరామ నవమి వేడుకలు - పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే



**జూపాడుబంగ్లా, మార్చి 30, ప్రభాతవార్త :** శ్రీశోభకృత్ నామ సంవత్సర చైత్రశుద్ధ నవమి నక్షత్ర యుక్త అభిజిత్ లగ్నమందు మండలం వ్యాప్తంగా శ్రీరామనవమి వేడుకలు గురువారం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయాలను అందంగా విద్యుద్దీపాలు, పూలతో అలకరించారు. తెల్లవారుజాము నుంచే ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మండలంలోని తంగడంచ, మండ్లెం, భాస్కరపురం, తాటిపాడు, పారుమంచాల, జూపాడుబంగ్లా, చాబోలు తదితర గ్రామాల్లో ప్రత్యేకంగా అలంకరించిన మండపాల్లో శ్రీ సీతారాముల విగ్రహాలను కూర్చుండబెట్టి వేదమంత్రాల మధ్య స్వామివారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిపించారు. తూడిచెర్లలోని శ్రీసీతా సమేత కోదండ రామాలయంలో ఎమ్మెల్యే ఆర్థర్, వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి చెరుకుచెర్ల రఘురామయ్యలు ప్రత్యేక పూజలు చేయించారు. ముందుగా ఎమ్మెల్యేకు దేవాదాయశాక అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన శ్రీస్వాములు వారి కళ్యాణంలో పాల్గొన్నారు. స్వాముల వారి కళ్యాణం తిలకించేందుకు భక్తులు రాముల వారి దేవాలయాలకు లధిక సంఖ్యలో తరలి వచ్చారు. స్వామివార్ల తలంబ్రాల అనంతరం భక్తులు తమకు తోచిన విధంగా కానుకలు సమర్పించారు. కళ్యాణం అనంతరం భక్తులకు పానుక పందేరాలను చేశారు. సాయంత్రం తంగడంచ, 80. బన్నూరు, పారుమంచాల, తూడిచెర్ల గ్రామాల్లో స్వాములవారి విగ్రహాలను ప్రభలపై కూర్చుండబెట్టి గ్రామ పురవీధుల గుండా ఊరేగించారు. తూడిచెర్లలో అన్నదాన కార్యక్రమాని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసి పోచా జగదీశ్వరరెడ్డి, సర్పంచ్ బాలమద్దిలేటి, దొడ్డాసుధాకర్, చెన్నారెడ్డి, గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అబ్బాయి కిడ్నాప్ కేసులో ముగ్గురు అరెస్టు



**కర్నూలు క్రైమ్, మార్చి, 30, ప్రభాతవార్ :** కర్నూలు నగరంలోని శరీన్ నగర్‌కు చెందిన లలిత కుమారుడు ప్రవీన్ కిడ్నాప్ కేసులో ముగ్గురుని అదుపులోకి తీసుకున్నాట్లు కర్నూలు నగర డిఎస్పీ మహేష్ నాలుగవ పట్టణ సిఐ శంకరయ్య తెలిపారు. లలితమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గురువారం లక్ష్మీనారయాణమ్మను అదుపులోకి తీసుకుని విచారించారు. వారు తెలిపిన వివరాల మేరకు శరీన్ నగర్‌కు చెందిన కోతి లలితమ్మకు ఇద్దరు కుమారులు ప్రశాంత్ కుమార్ ప్రవీణ్‌లతో కలిసి జీవనం సాగిస్తుంది. అక్కడే నివాసం ఉంటున్న లక్ష్మీనారయణమ్మ లలితమ్మకు భర్త లేనందన ఇద్దరు కుమారులను సాకుటకు ఇబ్బంది అవుతుందని తనకు ఒక బిడ్డని ఇవ్వమని పలుమార్లు లలితను అడిగిన ఆమె నిరాకరించింది. సమయం కోసం వేచి చూస్తున్నా లక్ష్మీనారాయణ గత శుక్రవారం కల్లూరులో జరిగిన చౌడేశ్వరి జాతరకు ఇరువురు కలిసి వెళ్లారు. పథకం ప్రకారం లక్ష్మనారయణమ్మ దాహం వేస్తున్నదని లలితకు తెలిపింది. లలితమ్మ పెద్ద కుమారుడుతో త్రాగునీరు తేవడానికి వెళ్లిన సమయంలో ప్రవిణ్ ను మాయం చేసి లక్ష్మీనారయణమ్మ చెల్లలి ఆయిన మునీశ్వరి ఆమె భర్త నాగార్జునలకు ప్రవీణ్ ను అందజేసింది. బాలుడిని అపహరించినందుకు లక్ష్మీనారయణమ్మ మునీశ్వరమ్మ నాగార్జులపై కేసు నమోదు చేసి జైలుకు పంపుతున్నట్లు వారు తెలిపారు. పాత్రికేయుల సమావేశంలో ఎస్ఐ రామయ్య వారి సిబ్బంది ఉన్నారు.

# కమనీయం..రమణీయంగా రాములవారి కల్యాణం



**బనగానపల్లె, మార్చి30, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంతోపాటు మండలంలోని పలు రామాలయాల్లో, శ్రీ ఆంజనేయస్వామి ఆలయాలతోపాటు, వైష్ణవాలయాల్లో, బాబా మందిరాల్లో గురువారం శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వడపప్పు, పానకం పంపిణీలతోపాటు పలుచోట్ల భక్తులకు అన్నదాన వితరణ గావించారు. మండల పరిధిలో శ్రీరామనవమి వేడుకలు నిరాడంబరంగా నిర్వహించారు. శ్రీ సీతారామలక్ష్మణ ప్రతిమలను ప్రత్యేకంగా అలంకరించారు. రామాలయాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. ఉదయం నుంచి భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. పట్టణంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో శ్రీరామనవమిని పురస్కరించుకుని శ్రీ స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. దేవదేవేరులను కళ్యాణమూర్తులుగా అలంకరించారు. వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య కళ్యాణం కన్నులపండువగా నిర్వహించారు. అన్నప్రసాద కార్యక్రమం, రాత్రికి స్వామి అమ్మవార్ల గ్రామోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు.

**ఘనంగా శ్రీరామనవమి వేడుకలు :** కల్యాణోత్సవాల్లో పాల్గొన్న పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి మరియు బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి : శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని గురువారం బనగానపల్లె పట్టణంతోపాటు మండలంలోని గ్రామ గ్రామనా ప్రజలు శ్రీరామనవమి పండుగ వేడుకలను అత్యంత వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అవుకు మండలంలోని గుండ్లశింగవరం, సీతారామాపురం శ్రీ కాశిరెడ్డినాయన ఆశ్రమంలో రాములవారి కల్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆయా కల్యాణోత్సవాల్లో పాణ్యం, బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, కాటసాని రామిరెడ్డిలు శ్రీ రాములవారి, అమ్మవారి తరుపున సతీసమేతంగా దంపతులుగా కూర్చొని కల్యాణమహోత్సవంలో పాల్గొన్నారు. ముందుగా పాణ్యం, బనగానపల్లె ఎమ్మెల్యేలు కాటసాని రాంభూపాల్‌రెడ్డి, కాటసాని రామిరెడ్డిలు సీతారామాపురం శ్రీ కాశిరెడ్డినాయన ఆశ్రమానికి చేరుకోగానే ఆశ్రమ వ్యవస్థాపకులు శ్రీ గణపతి స్వామివారు వారికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కల్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు పెద్దఎత్తున భక్తులు, మహిళలు తరలివచ్చి ఆద్యంతం కల్యాణోత్సవాన్ని తిలకించి శ్రీరామచంద్రుడి కృపకు పాత్రులయ్యారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు భక్తులకు వడపప్పు, పానకంతోపాటు అన్నదాన వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం రాత్రి రాములవారి గ్రామోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు.

## రమణీయం..సీతారాముల కళ్యాణం..!

**:- లోకకళ్యాణార్థం 12సం॥లుగా నిర్విరామంగా స్వామి వారి పెళ్లి వేడుక**

**:- కళ్యాణాన్ని తిలకించేందుకు విచ్చేసిన ఎమ్మెల్యే తనయుడు మనోజ్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, అశేష భక్తజనం..**



**ఆదోని, మార్చి 30, ప్రభాతవార్త :** రామాయ..రామభద్రాయ..రామచంద్రాయ..వేధసే..రఘునాథాయ నాథాయ సీతాయా:పతయే నమ:..చరిత్రల ఆధారంగా శ్రీరాముడు జన్మించిన పవిత్రమైనరోజు సీతారాముల వారి కళ్యాణం జరిగిన రోజు శ్రీరాముడు పట్టాభిషిక్తుడైన రోజుగా చెప్పుకునే ప్రపంచవ్యాప్తంగా జరుపుకనే పెద్దపండుగ శ్రీరామనవమి పండుగ. శ్రీరామనవమి పురస్కరించుకుని గురువారం 23వ వార్డు శంకర్‌నగర్ కాలనీలో గల బేడబుడగజంగం అభయాంజనేయ దేవస్థానంలో వేదాంతం రంగనాథాచార్యుల చేతుల మీదుగా సీతారాముల వారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ పెళ్లి వేడుకకు ఎమ్మెల్యే తనయుడు మనోజ్‌రెడ్డి, 23వ వార్డు వైసిపి ఇంచార్జ నాయకులు మాధవరెడ్డి, వీరభద్రారెడ్డి, పారిశ్రామికవ్యక్తులు, అశేష భక్తజనం పాల్గొన్నారు. ఈ మేరకు కళ్యాణం జరిపించే వేదపండితులు భక్తులకు శ్రీరామావతారం గురించి ప్రవచనం చేస్తు రమణీయం శ్రీ సీతారాముల కళ్యాణం అంటు శ్రీ మహావిష్ణువు యొక్క 7వ అవతారంగా భూమి మీద సంచరించి మానవతా విలువలకు తెలిపిన మహోన్నతమైన వ్యక్తి శ్రీరాముడు. ధర్మమునకు మూర్తీభవించిన నిదర్శనం శ్రీరాముడు. ఈ రోజున రామకళ్యాణం చేయుట వలన అనంత పుణ్యాఫలితం లభిస్తుంది. శ్రీరామునిని పూజిస్తే ధైర్యము..విజయము..ఆయురారోగ్యాలు, అష్టఐశ్వర్యాలు లభిస్తాయి. రామనామమును జపించినా..రామకథను వినినా..సీతారామ కళ్యాణం తిలకించినా..విన్నా..స్వామి వారి ప్రసాదం తీసుకొనినా..సీతారాముని అనుగ్రహం తప్పక కలుగుతుందని తెలిపారు. ఉదయం 10.30గంటలకు మొదలైన సీతారాముల కళ్యాణం మద్యాహ్నం 12.30గంటలకు ముగిసింది. అనంతరం విచ్చేసిన ప్రజా ప్రతినిధులు, పారిశ్రామిక వ్యక్తులకు, భక్త బృందానికి అన్నదాన కార్యక్రమం, సాయంత్రం సీతారాముల వారి పల్లకి సేవ నిర్వహించారు. లోకకళ్యాణార్థం ఈ కార్యక్రమం గత పన్నెండు సంవత్సరాలుగా నిర్విరామంగా నిర్వహిస్తున్నా బేడబుడగ జంగాల వారికి విచ్చేసిన భక్తులకు వేదపండితులు స్వామి వారి తలంబ్రాలు అందచేశారు.

## కళ్యాణం కమనీయం జగదాభిరాముని కళ్యాణం

**- సీతారాముల నామస్మరణతో మార్మోగిన ఆలయాలు**





**మిడుతూరు, మార్చి30, ప్రభాతవార్త ;** ఏకపత్నివ్రతుడు, ఒకేమాట, ఒకే బాణం, మాట తప్పని వ్యక్తిత్వం అన్న లక్షణాలున్న మహనుభావుడు ఎవరంటే మొదట గుర్తుకొచ్చేది శ్రీరామ వల్లభుడు. దరనిలో జన్మించి, అగ్ని పునీతురాలైన సీతమ్మ తల్లి, ఇలాంటి దేవతామూర్తుల కళ్యాణ నవమి రోజే శ్రీరామనవమి. ఈ సందర్భంగా సీతారామాలయాలు పూలమాలలతో ముస్తాబయ్యాయి. పచ్చని తోరణాలతో దేవాలయాలు అలంకరించారు. వేదమంత్రోచ్చరణల నడుమ వేద పండితులు సంప్రదాయబద్దంగా పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. భాజా భజంత్రీల మధ్య కమనీయంగా అంగరంగ వైభవంగా భక్తజన సందోహాలమధ్య సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా కనువిందుగా సాగింది. మండలకేంద్రమైన మిడుతూరులోని శ్రీరాముల దేవలయంలో, వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో, సుంకేసుల గ్రామంలోని శ్రీరాముల దేవాలయంలో సీతారాముల కళ్యాణం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా మల్లికార్జునరావు పాల్గొనగా, సుంకేసుల గ్రామంలో సాయంత్రం భక్తజనులు పాల్గొనగా ఉత్సవమూర్తులు ఆశీనులైన రథోత్సవం పురవీధుల్లో ఊరేగించారు. ఈ సందర్భంగా అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి అమ్మవార్ల ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా మల్లికార్జునరావు పాల్గొనగా, సుంకేసుల గ్రామంలో గ్రామపెద్దలు, నిర్వాహకులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని మృతదేహం లభ్యం

**ఆత్మకూరు మార్చి 30, ప్రభాతవార్త :** నంద్యాల జిల్లా ఆత్మకూరు సబ్‌డివిజన్ పరిదిలోని దుద్యాల రోడ్ సమీపంలోఅనుమానస్పూర్తి మృతదేహం లభించింది. ఈ గుర్తుతెలియని వ్యక్తి ఎలా మృతి చెందాడు. ఎన్నో ఆరోపనలు వెళ్లెత్తుతున్నాయి. కక్షలతోటే, లేదా యువకులు మద్యం సేవించి అక్రమసంబందాల కారణాల వల్ల జరిగిన సంఘటన అని ప్రజలు గుసగుస లాడుతున్నారు. లేకపోతే పారెస్టు అదికారుల పర్‌మీషన్ లేకున్నా అడివి జంతువులను చంపడానికి పెట్టిన కరెంట్ వలన మృతిచెందాడని సందేహం మొదలైంది. లేకపోతే మద్యం బాబులు ఎక్కడ పడితే అక్కడ కక్షలతో కుట్రలతో కదుపులో పెట్టుకొని మద్యం మత్తులో ఇద్దరు లేక ముగ్గురు కలిసి బండరాళ్ళతో కొట్టిసిసాలతో పొడిచి చంపేశారని ప్రజలు అనుకుంట్టున్నారు. ఇప్పటికైన ఉన్నత అధికారులుస్పందించి ఊరుబైట గ్రూపులు గ్రూపులుగా మద్యం సేవించే యువకులను అదుపులోకి తీసుకొని కఠి నమైన శిక్షలు వేస్తే తప్ప ఇలాంటి కక్షకార్పణ్యాలకు పాల్‌పడె మద్యం మత్తులో మనుసులను చంపే రాక్షసులను అదుపులోకి తీసుకోవచ్చని ప్రజలు వాపోతున్నారు.

## జగనన్నకు థ్యాంకు చెబుదాం - బి వై రామయ్య



**కర్నూలు మున్సిపల్ మార్చి, 30, ప్రభాతవార్త:** వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు కృషిచేస్తున్న ముఖ్యమంత్రి జగనన్నకు థ్యాంకు చెబుదామని వైయస్ఆర్‌సిపి జిల్లా అధ్యక్షులు, నగర మేయర్ బి వై రామయ్య అన్నారు. ఏప్రిల్ 2న కర్నూలు నరగంలో గౌరిగోపాల్ హాస్పటల్ సర్కిల్ నందు జరగనున్న వాల్మీకుల మహాప్రదర్శనకు చేపట్టాల్సిన ఏర్పాట్లను గురువారం బి వై రామయ్య పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఆదివారం కర్నూలు నంద్యాల జిల్లాల నుంచి వాల్మీకులు వేలాదిగా తరలివస్తారని వచ్చిన వారికి ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా అన్నిఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 10 గంటలకు జిల్లా పరిషత్ కార్యాలయం నుంచి గౌరిగోపాల్ హాస్పటల్ సర్కిల్ వద్ద ఉన్న వాల్మీకి విగ్రహం వరకు కాలినడకన వచ్చి అనంతరం సభ జరుగుతుందన్నారు. సభకు కార్మిక మంత్రి గుమ్మనూర జయరాంతోపాటు వాల్మీకి సామాజిక వర్గ ప్రజా ప్రతినిధులు వివిధ సంఘాల నేతలంతా హాజరవుతారని తెలిపారు. నేడు జగన్ చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని అందుకే ఆయనకు మద్దతుగా వాల్మీకులంతా థ్యాంకు చెబుతూ తమ సత్తాను చూపిస్తామని అన్నారు. కార్యక్రమంలో విద్యాసాగర్, భానుప్రకాష్‌లు పాల్గొన్నారు.

## ఎస్ఎస్‌సి పరీక్షల ఇన్విజిలెటర్లకు నిబంధనలు విడుదల చేసిన డైరెక్టరు

**నంద్యాల విద్య, మార్చి, 30, ప్రభాతవార్త:** ఏప్రిల్ 3 నుంచి పదవతరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈపరీక్షలకు జిల్లాస్థాయిలో 125 పరీక్షా కేంద్రాల్లో 25,411 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారు. ఇన్విజిలెటర్లుగా సుమారు 1100 మంది ఉపాధ్యాయులను నియమించారు. గత ఏడాది పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు మాస్ కాపీయింగ్‌కు పాల్పడ్డారని ఇన్విజిలెటర్లను, చీఫ్ సూపరింటెండెంట్‌లను, డిపార్టుమెంటల్ అధికారులను సస్పెండ్ చేసి క్రిమినల్ కేసులు నమోదుచేశారు. ఈసారి ఆవిధంగా జరగకూడదని ఇన్విజిలెటర్లకు ప్రత్యేక నిబంధనలురాష్ట్ర ప్రభుత్వం జారీచేసినట్లు జిల్లా విద్యాశాఖాధికారి డిఇఒ ఎం అనురాధ తెలిపారు. ఇన్విజిలెటర్ల ఏవరు సెంటర్లకు సెల్‌ఫోన్ తెచ్చుకోకూడదు. పరీక్ష రోజు 8.30 గంటలకు హాజరుకావాలి. అమ్మాయిలను, మహిళా ఉపాధ్యాయులే తనిఖీ చేయాలి. లాటరీ పద్దతి ద్వారా రూంలు కేటాయించాలి. సెంటర్‌లోకి వెళ్లె ముందు ఐడింటికార్డు ధరలించాలి. ఓఎమ్మార్‌సీట్లను విద్యార్థులకు ఇచ్చేటప్పుడు వారి పేర్లను బిగ్గరగా చదవాలి. ఓఎమ్మార్‌షీట్‌పై, అడిషనల్ షీట్‌పైన మెయిన్ అన్సర్‌షీట్ నంబరు వేయాలి. విద్యార్థుల వద్ద ఎలక్ట్రానిక్ పరికరాలు, క్యాలిక్యులేటర్లు, సెల్‌ఫోన్లు లేకుండా చూడాలి. పరీక్షల్లో హాల్‌టిక్కెట్ నంబరు ఎక్కడా రాయకూడదు. ఒక్క ప్రశ్నపత్రం మీద మాత్రమే రాయాలి. ఒక్కొక్క విద్యార్థికి ఎన్ని అడిషనల్ షీట్‌లు, గ్రాఫ్‌లు ఇవ్వబడ్డాయో పూర్తి సమాచారం ఉండాలి. విద్యార్థులను మాటిమాటికి బయటకు పంపకూడదు. టాయిలెట్‌కు పంపగలిగితే వారిని అబ్జర్వేషన్‌లో ఉంచాలి. పరీక్ష పూర్తి అయిన తరువాత చివరి పేజిలో విద్యార్థుల చేత ది ఎండ్ అని రాయించి ఇన్విజిలేటర్ సంతకం చేయించాలి. విద్యార్థుల దగ్గర నుంచి అన్సర్ షీట్ తీసుకున్న తరువాత వాటిని వరుసక్రమంలో పెట్టాలి. బండిల్‌ప్యాక్ అయ్యేంతవరకు సహకరించాలి. పరీక్షా కేంద్రాల్లో గ్రౌండ్ లెవెల్‌నందు ఇన్విజిలేటర్‌ప్రధానం కాబట్టి ప్రధానం కాబట్టి పరీక్షలు సంతృప్తిగా నడపగలిగితే సెంటర్‌కు మంచి పేరు వస్తుంది. ప్రశ్నాపత్రంలు అదేరోజు సంబంధించినవా, కావా, మీడియం కోడ్‌లను సరిచూసుకోవాలి. తప్పుడు ప్రశ్నపత్రం ఇస్తే సిఎస్ లేదా డిఒలకు రిటన్ చేయాలి. ఇన్విజిలేటర్ సీటింగ్ అరెంజ్‌మెంటు మార్చకూడదు. ఫోటో అటెండెన్స్ విద్యార్థుల సంతకం చేయించాలి. పరీక్ష ముగియడానికి 10 నిమిషాలు ముందే విద్యార్థులచే ట్యాగ్ కట్టించాలి. గైర్హాజరైన విద్యార్థుల విషయంలో ఓఎమ్మార్‌ను రెడ్‌ఇంకుతో క్యాన్సల్ చేయాలి. బార్‌కోడ్‌ను డిస్టబ్‌చేయరాదు. మాల్‌ప్రాక్టిస్‌కు అవకాశం లేకుండా పరీక్షలకు పకడ్బందిగా నిర్వహించాలని ఆమె అదేశాలు జారీచేశారు.

## శ్రీమఠంలో శ్రీరామ నవమి వేడుకలు

**:-మూలరాములకు ప్రత్యేక పూజలు చేసిన పీఠాధిపతి**

**:-అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు**



**మంత్రాలయం, మార్చి 30, ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో శ్రీరామ నవమి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో ఈ వేడుకులు నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా స్వామి వారికి వేకువజామునుండే ప్రత్యేక పూజలు చేశారు. నిత్యపూజల్లో భాగంగా సుప్రభాతసేవ, నిర్మల విసర్జన సేవ, రాయర పాదపూజ, అష్టోదకం, కనకాభిషేకం, పల్లకిసేవ, మంగళహారతితదితర పూజలు నిర్వహించారు. అనంతరం మహా అభిషేకాలు నిర్వహించి భక్తులకు అనుగ్రహ సందేశం ఇచ్చారు. ఈ వేడుకల్లో ఏపి నుండేకాక కర్ణాటక, తెలంగాణ, మహారాష్ట్ర, తమిళనాడు తదితర రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీర్వాదం పొందారు.

## ఆస్థికోసం అన్నదమ్ముల ఘర్షణ

**- కొడవలితో తమ్ముడిని నరికిన అన్న - తమ్ముడకి తీవ్ర గాయాలు - అన్నకు స్వల్ప గాయాలు - ఆసుపత్రికి తరలింపు -కేసు నమోదు చేసిన పోలీసులు**



**రచ్చుమర్రి(మంత్రాలయం), మార్చి 30, ప్రభాతవార్త:** మంత్రాలయం మండలం మాధవరం పోలిస్ స్టేషన్ పరిధిలోని రచ్చుమర్రి గ్రామంలో అన్నదమ్ముల మధ్య నెలకొన్న స్థలం వివాదంలో జరిగిన దాడిలో తమ్ముడికి తీవ్ర గాయాలు కాగా అన్నకు స్వల్ప గాయాలయ్యాయి. మాధవరం ఎస్ఐ కిరణ్‌బాబు తెలిపినవివరాల మేరకు గ్రామానికి చెందిన ఈడిగ పెద్ద ఈరప్ప, చిన్న ఈరప్పలు సొంతం అన్నదమ్ములు. అయితే వీరిమధ్య గత కొంతకాలంగా 60 సెంట్ల పొలం విషయంలో వివాదం కొనసాగుతోంది. గురవా రం మరోసారి ఈ పొలం విషయంలో ఇద్దరు అన్నదమ్ములు గొడవ పడ్డారు. ఈ ఆవేశంలో అన్న తమ్ముడిపై కొడవలితో దాడిచేశాడు. ఈ సంఘటనలో తమ్ముడి చేతికి బలమైన గాయం అయ్యింది. శరీరంపై కూడా గాయాలయ్యాయి. అన్న తలకు స్వల్ప గాయమయ్యింది. తీవ్ర గాయాలపాలైన తమ్ముడు చిన్న ఈరప్పను అంబులెన్స్‌లో ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారం తెలుసుకున్న మాధవరం ఎస్ఐ సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. ఇద్దరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## సీతారాముల కళ్యాణం.....రమణీయం....



**బండిఆత్మకూరు, మార్చి, 30, ప్రభాతవార్త:** శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని సంతజూటూరు గ్రామంలోని రామాలయంలో నిర్వహించిన శ్రీసీతారాముల కళ్యాణం వింజమూరి గౌతమ్‌కుమార్ శర్మ ఆధ్వర్యంలో అంగరంగవైభవంగా కన్నుల పండువగా జరిగింది. రామాలయంలో ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శ్రీ సీతారాముల కళ్యాణోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు. భక్తులు శ్రీసీతారాముల కళ్యాణాన్ని తిలకించారు. ఆలయ ప్రాంగణం శ్రీరామనామ స్మరణతో మారుమోగింది. కళ్యాణానికి హాజరైన భక్తులు తీర్థప్రసాద వితరణ అనంతరం అన్న ప్రసాదాన్ని ఆలయనిర్వాహకులు అందించారు. శ్రీసీతారామ కళ్యాణం సందర్భంగా ఆలయ పురోహితుడు వింజమూరి గౌతమ్‌కుమార్ శర్మ శ్రీరామనవమి, శ్రీసీతారామ కళ్యాణ మహోత్సవ విశిష్టతను భక్తులకు తెలిపారు. హిందువులకు అత్యంత ముఖ్యమైన పండుగ శ్రీరామనవమి, శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవానికి ఎంతో విశిష్ట, ప్రాముఖ్యత ఉందన్నారు. ముఖ్యంగా శ్రీరాముడు వసంత రుతువులో క్షేత్రశుద్ధ నవమి పునర్వాసు నక్షత్రపు, సర్కాటక లగ్నంలో అభిజిత్ ముహుర్తంలో త్రేతాయుగంలో జన్మించారని 14 సంవత్సరాల అరణ్యవాసం, రావణ సంహార అనంతరం శ్రీరాముడు సీతాసమేతంగా అయోద్యలో పట్టాభిసిక్తుడయ్యాడని ఈశుభసంఘటన కూడ క్షైత్రశుద్దనవమి నాడే జరిగిందని శ్రీసీతారాముల కళ్యాణం కూడ ఈరోజే జరిగిందని అందుకే క్షైత్రశుద్ధనవమినాడు భారతీయులందరు పరమ పవిత్రమైన రోజుగా భావించి శ్రీరామనవమి వేడుకలను సీతారాముల కళ్యాణమహోత్సవాన్ని అంగరంగవైభవంగా, రమణీయంగా జరుపుకోవడం సాంప్రదాయంగా వస్తుందని తెలిపారు. లోకకళ్యాణం సకల జనుల లోక సంరక్షణమే శ్రీరామనవమి శ్రీసీతారాముల పర్వదిన పరమార్ధం అన్నారు. రామాలయం భక్తులతో భక్తిపారవశంతో పులకించింది.

## శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న ఎంఎల్ఏ తొగూరుఆర్థర్



ప్రత్యేకపూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే తొగూరుఆర్థర్

**పాములపాడురూరల్, మార్చి30, ప్రభాతవార్త :** మండలపరిధిలోని కృష్ణానగర్‌గ్రామంలో గురువారం జరిగిన శ్రీరామనవమి వేడుకల్లో ఎంఎల్ఏ తొగూరుఆర్థర్ పాల్గొన్నారు. గ్రామప్రజలు, వైకాపా నాయకులు కార్యకర్తలు ఎంఎల్ఏకుస్వాగతం పలికారు. శ్రీసీతారామాలయంలో రాములవారి పట్టాభిషేకం, కళ్యాణమహోత్సవం ఘనంగా జరిగాయి. ఎంఎల్ఏ మాట్లాడుతూ మండల ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. రాములవారి ఆశిస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలన్నారు. కార్యక్రమంలో వడ్డెర కార్పోరేషన్ డైరక్టర్ రామసుబ్బయ్య, వైకాపా నాయకులు ముడియాల వెంకటరమణారెడ్డి, చైదయ్య, ముర్తుజావలి, జబ్బార్‌గౌన్, గ్రంధీవీరయ్య, బాలీశ్వరరెడ్డి, నెమలి రమణారెడ్డి, మురహరి రాజన్న, గంటా రమేష్, భీమశేఖర్, సుబ్బారెడ్డి, సర్పంచ్ మాణిక్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

**హాలహర్వి, మార్చి 30, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన హాలహర్వి, బాపురం, గూళ్యం తదితర గ్రామాల్లో గురువారం శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి ఆకుపూజలు, పంచామృతా భిషేకం, పాలాభిషేకం, గణపతి పూజ తదితర పూజలు నిర్వహించారు. అనంతరం పండితుల వేదమంత్రాలతో సీతారాముల కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. సాయంత్రం స్వామి వారికి మంగళారతులు, కోలాట, పల్లకి సేవ తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కమిటీ సభ్యులు టీచర్ బసవరాజు, పార్థన్న, మారేష్, పూజారిసీతారాముడు, బాపురం నాగన్నగౌడ్ తదితరులున్నారు.

## అత్యంత వైభవంగా శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవం



**నందికొట్కూరు, మార్చి 30, ప్రభాతవార్త:** శ్రీరామ నవమి పండుగను పురస్కారించుకొని పట్టణంలోని రామాలయంలో శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. గురువారం అంగరంగ వైభవంగా అలంకరించిన కళ్యాణ మండపంలో స్వామివారి పక్షాన బద్రిశెట్టి కుటుంబం అమ్మవారి పక్షాన అల్వాల రాంమూర్తి కుటుంబం పెళ్ళి పెద్దలుగా కూర్చోన్నారు. 12 గంటలకు శ్రీసీతారాముల ఉత్సవమూర్తులు కళ్యాణ వేదికపై ఆశీనులు కాగా పురోహితులు సాంప్రదాయ బద్దంగా భాజభజంత్రీల మధ్య శ్రీసీతారాముల కళ్యాణం కన్నుల పండుగలా జరిగింది. అశేషభక్తజనులు తలంబ్రాలు సమర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మరియు రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.